RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు


తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 259 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

గురువారం 26, జనవరి 2023




Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

# గణతంత్ర వేడుకలను ప్రభుత్వం నిర్వహించాల్సిందే..

## గణతంత్ర వేడుకలపై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు

## పరేడ్‌తో కూడిన వేడుకలు నిర్వహించాలని ఆదేశాలు

## కేంద్రప్రభుత్వం గైడ్‌లైన్స్ పాటించాలని సూచన





**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** తెలంగాణలో రిపబ్లిక్ డే వేడుకలపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలో రిపబ్లిక్ డే వేడుకల నిర్వహణపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గణతంత్ర దినోత్సవ నిర్వహణపై కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం పాటించాలని పరేడ్‌తో కూడిన వేడుకలు నిర్వహించాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం రిపబ్లిక్ డే ఉత్సవాలు నిర్వహించకపోవడంపై దాఖలైన పిటిషన్ పై విచాణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అంతకు ముందు ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించిన అడ్వొకేట్ జనరల్.. కొవిడ్ కారణంగా పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించడం లేదని చెప్పారు. రాజ్ భవన్‌లో ఇప్పటికే గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తయ్యాయని.. ఈ పిటిషన్ రాజకీయ దురుద్దేశంతో వేశారని ఏజీ కోర్టుకు విన్నవించారు. అయితే కోవిడ్ ప్రోటోకాల్ జీవో కోర్టుకు ఎందుకు సమర్పించలేదని కోర్టు ఏజీని ప్రశ్నించింది. 1950 నుంచి దేశంలో గణతంత్ర వేడుకలు జరుగుతున్నాయని.. పెరేడ్ తప్పకుండా నిర్వహించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. పెరేడ్ ఎక్కడ నిర్వహించాలో ప్రభుత్వం నిర్ణయించుకోవాలని సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం గణతంత్ర వేడుకలు అధికారికంగా నిర్వహించాలని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. శ్రీనివాస్ అనే వ్యక్తి వేసిన పిటిషన్‌పై బుధవారం కోర్టులో సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. గణతంత్ర వేడుకలను రాజ్‌భవన్ కే ఎందుకు పరిమితం చేశారని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇచ్చిన గైడ్‌లైన్స్ పాటిస్తారా? లేదా? చెప్పాలంది. పిటిషనర్ తరఫున న్యాయవాది, మరోవైపు ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ తమ వాదనలు వినిపించారు. ఇరువైపు వాదనలు విన్న హైకోర్టు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్‌లైన్స్ పాటించాలని పేర్కొంది. అలాగే గణతంత్ర వేడుకలకు కోవిడ్ కారణం చూపడం సరికాదని.. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం తప్పకుండా పరేడ్ గ్రౌండ్‌తో కూడిన వేడుకలు నిర్వహించాలని, పరేడ్ ఎక్కడ నిర్వహించాలో ప్రభుత్వం నిర్ణయించుకోవాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టులో సయితం గణతంత్ర వేడుకలు జరుపుతామని న్యాయస్థానం పేర్కొంది.



# దొరా!

## నీ గడీల నుండి సంకెళ్లు తెంచుకొని వెళ్లిపోతున్నాను

- మున్సిపల్ చైర్పర్సన్ పదవికికు రాజీనామా చేస్తున్నా!
- ఎమ్మెల్సీ కవిత మనుషులమని ఎమ్మెల్యే అణిచివేత
- అవిశ్వాసం ఎమ్మెల్యే ఆడిన డ్రామా?
- ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌తో నా కుటుంబానికి ప్రాణ హాని ఉంది - జిల్లా ఎస్పీకి నివేదన
- ఫలించని పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ రమణల సంధి యత్నాలు



**జగిత్యాల జనవరి 25 (ప్రజా మంటలు):** గత నాలుగు రోజులుగా నడుస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ పై అవిశ్వాసం డ్రామాకు ఈ రోజు చైర్పర్సన్ బోగ శ్రావణి రాజీనామాతో తెరపడింది. రెండు రోజులపాటు జరిగిన సంధి యత్నాలు వికటించినా నేపథ్యంలో, మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, గత మూడు సంవత్సరాలలో ఎమ్మెల్యేతో ఆధిపత్య వ్యవహార శైలితో, ఎంతో నరకం అనుభవించానని గద్గద స్వరంతో వివరిస్తూ, తన రాజీనామాను ప్రకటించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి మాట్లాడుతూ.. గడిచిన 3 సంవత్సరాల నుండి ప్రశ్నించడమే పనిగా పెట్టుకొని, ఎమ్మెల్యే అడుగడుగునా తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, దొరా ! ఇక నీ గదీలనుండి సంకెళ్లుతెంపుకొని బయటకు వెళుతున్నాని, బీసీ మహిళననే గౌరవం లేకుండా, ప్రతిక్షణం తనను అవమానాలకు గురిచేశాడని తీవ్రమైన

మిగతా... 2లో

## ప్రజలకు కెసిఆర్ గణతంత్ర శుభాకాంక్షలు



**హైదరాబాద్,జనవరి25 (ప్రజామంటలు):** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర, దేశ ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. సమానత్వంతో కూడిన సమర్ధవంత మైన ప్రజాస్వామిక పాలన ద్వారానే దేశ రాజ్యాంగం ఆశించిన లక్ష్యం పరిపూర్ణంగా సిద్ధిస్తుందని పేర్కొ న్నారు. రాజ్యాంగబద్ధ పాలనకు అంకు రార్పణ జరిగిన రోజు పౌరులందరికీ పండుగ రోజు

## గణతంత్ర దినోత్సవ పోలీస్ పురస్కారాల ప్రకటన

### ఎపిలో 17, తెలంగాణలో 15మందికి పతకాలు



**న్యూఢిల్లీ,జనవరి25(ప్రజామంటలు):** జనవరి 26 గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని కేంద్ర హౌంశాఖ సైనిక, పోలీసు అధికారులకు పతకాలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా 901 మందికి పోలీసు పతకాలను అందజేయనుంది. ఈ మేరకు బుధవారం అవార్డుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో తెలుగు రాష్ట్రాల్లో ఎపి నుంచి 17, తెలంగాణ నుంచి 15 మందికి ఈ పతకాలు దక్కాయి. 140 మందికి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ (పీఎంజీ), 93 మంది పోలీసులకు రాష్ట్రపతి పోలీసు పతకాలు (పీపీఎం), 668 మందికి పోలీస్ విశిష్ట సేవా (పోలీసు మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్) పతకాలను ప్రకటించింది. తెలుగు రాష్ట్రాల్లో పోలీసుల అవార్డుల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి 17, తెలంగాణ నుంచి 15 మందికి పోలీసు

మిగతా... 2లో



## ఈజిప్టు అధ్యక్షుడితో మోడీ భేటీ

- పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ,జనవరి25(ప్రజామంటలు):** భారత 74వ గణతంత్ర వేడుకలకు హాజరయ్యేందుకు ముఖ్య అతిధిగా వచ్చిన ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసితో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపరిచేలా వ్యవసాయం, డిజిటల్ డొమైన్, వాణిజ్యంతో సహా వివిధ రంగాలపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపారు. ఆసియా, ఆఫ్రికా మధ్య వారధిగా ఉండే ఈజిప్టుతో తమ సంబంధాలు మరింత పెరుగుతున్నా యని, ప్రాచీన, సాంస్కృతిక, ఆర్థికపరమైన సంబంధాలను మరింత బలో పేతం చేసేందుకు ఈ చర్చలు ఎంతో సహకరిస్తాయని కేంద్ర విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ఆరిందమ్ బాగ్చి వెల్లడించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఓ ఈజిప్టు అధ్యక్షుడు ఆహ్వానం పొందడం ఇదే తొలిసారి కావడం విశేషం.



## ఎమ్మెల్యే సంజయన్న అందరివాడు

### చైర్పర్సన్ బోగ శ్రావణి మాటలు అవాస్తవం

### ఆరోపణలను తిప్పికొట్టిన మున్సిపల్ కౌన్సిలర్లు

**జగిత్యాల జనవరి 25(ప్రజా మంటలు):** తన పదవికి క్షణికావేశంలో రాజీనామా చేసిన జగిత్యాల మున్సిపాల్ చైర్పర్సన్ బోగ శ్రావణి స్థానిక ఎమ్మెలెసంజయ్ కుమార్ పై చేసిన ఆరోపణలు అన్నీ అవాస్తవమని, ఆయన అన్నివర్గాల ప్రజలతో, కౌన్సిలర్లతో కలిసి మెలిసి ఉండే సౌమ్యుదని భారస కౌన్సిలర్లు పత్రికా సమావేశంలో ప్రకటించారు. ఛైర్మన్ కు వ్యతిరేకంగా సంతకాలు చేసిన కౌన్సిలర్లతో పాటు, తటస్థ కౌన్సిలర్లు కూడా హాజరైన పత్రికా సమవేశంలో మాట్లాడిన వారంతా ఎమ్మెల్యే సంజయ్ అందరివాడని, అనాదరితో సమన్వయం చేసుకొంటూ పార్టీ అభివృద్ధికి, పట్టణాభివృద్ధికి కృషి చేస్తున్నాడని తెలిపారు.

మిగతా... 2లో

# పట్టణాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్

- డక్కన్ స్పోర్ట్స్ మాల్ ప్రమాదంతో కదలిక
- ప్రధాన పట్టణాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్
- ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రికెటీఆర్ సూచన
- మృతుల కుటుంబాలకు 5లక్షల చొప్పున పరిహారం
- అక్రమ నిర్మాణాలపై కమిటీ అధ్యయనం



**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** నగరంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన పట్టణాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఐటీ, పురపాల కశాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సికింద్రాబాద్ అగ్నిప్రమాద ఘటన నేపథ్యంలో మరోమారు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. బీఆర్‌కే భవన్‌లో హైదరాబాద్ నగరంలో భవనాల్లో అగ్నిప్రమాదల ఘటనపై ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. మంత్రి కేటీఆర్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి మంత్రులు మహమూద్ అలీ, తల సాని శ్రీనివాస్ యాదవ్, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ అంజనీ కుమార్, అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరంలో నిబంధనలు ఉల్లంఘి స్తున్న భవనాలపై తీసుకోవాల్సిన చర్యలపై భేటీలో చర్చించారు. ఫైర్ సేఫ్టీ లేని భవనాల గుర్తింపు, వాటిపై తీసుకోవాల్సిన చర్యలు, పాత భవనాలు, అక్రమ నిర్మాణాల కూల్చివేత, సెల్లార్లపై అక్రమ వ్యాపారాల నివారణకు కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా డెక్కన్ స్పోర్ట్స్ మాల్‌లో గల్లంతైన మృతులకు కుటుంబాలకు పరిహారం ప్రకటించారు.

మిగతా... 2లో







## ఆజ్మీర్ దర్గాకు చాదర్ పంపిన కెసిఆర్

**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ఏటా రాష్ట్ర ప్రభుత్వం తరఫున పంపే 'చాదర్' ను సీఎం కేసీఆర్ ఈ ఏడాది కూడా సమర్పించారు. బుధవారం ప్రగతి భవన్ లో ముస్లిం మతపెద్దల సమక్షంలో ప్రార్థనలు జరిపిన అనంతరం చాదర్ ను వక్ఫ్ బోర్డు అధికారులకు అందచేశారు. వారు దాన్ని అజ్మీర్ దర్గాలో సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రం మరింత ప్రగతి పథంలో సాగాలని,రాష్ట్ర, దేశ ప్రజలందరూ ఐకమత్యంతో జీవించేలా దీవించాలని అల్లాను ప్రార్థించారు.

### విద్యుత్ ఏసీడీ చార్జీల పేరిట

## పేదోడి జేబుకు చిల్లు

- విద్యుత్ చార్జీల భారం తగ్గించకపోతే పోరు
- సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** విద్యుత్ చార్జీల భారం తగ్గించకపోతే ప్రజల పక్షాన పోరాడుతామని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిహెచ్చరించారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. 'విద్యుత్ ఏసీడీ చార్జీల పేరిట పేదోడి జేబుకు చిల్లుపెట్టడానికి సిద్ధమయ్యారు. మీ తొమ్మిదేళ్ల అసమర్థ పాలన, అప్పుల భారం, ఆర్థిక సంక్షోభం తప్ప తెలంగాణకు ఒరిగింది శూన్యం' అని రేవంత్ రెడ్డి విమర్శించారు. అందులో 'మీ కుటుంబ అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ప్రభుత్వ సంస్థలు దివాలా తీశాయి. మీ అసమర్థతను, వ్యవస్థల పతనాన్ని కప్పి పుచ్చుకోవడానికి విద్యుత్ ఏసీడీ చార్జీల పేరిట ప్రజల నెత్తిన అదనపు భారం మోపుతున్నారు. గతంలో అభివృద్ధి చార్జీలు, ఎడ్యుకేషన సెస్ లు, గ్రీన్ సెస్‌ల పేరితో భారం

మిగతా... 2లో

## పోలీస్ సిబ్బందికి కంటి వెలుగు

### సద్వినియోగం చేసుకోవాలన్న డిజిపి



**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** పోలీసు సిబ్బందికి నిర్వహిస్తున్న కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. బుధవారం డీజీపీ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల కోసం ఏర్పాటుచేసిన కంటివెలుగు ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. వారం రోజుల పాటు ప్రత్యేక వైద్య శిబిరం కొనసాగుతుందని ఆయన వివరించారు. ప్రతి రోజు సుమారు వంద మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి ఒక్కరికి కంటిచూపు ఎంతో ప్రధానమైనదని, కళ్లను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని సూచించారు. డీజీపీ కార్యాలయ అధికారులు, ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు డీజీపీ తెలిపారు. డీజీపీ కార్యాలయంలో కంటి వెలుగును ఏర్పాటు చేయాలని కోరిన మీదట సంబంధిత అధికారులు వెంటనే స్పందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు..

# వేడుకలు రాజ్‌భవన్‌లోనే..

## రాజ్‌భవన్‌లోనే గణతంత్ర వేడుకలు

### తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్,జనవరి25: ఈ యేడుకూడా గణతంత్రవేడుకలను రాజ్‌భవన్‌లోనే నిర్వహిస్తారు. గవర్నర్ తమిళిసై జెండా ఆవిష్కరిస్తారు. సిఎస్ శాంతికుమార్, డిజిపి ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ మేరకు ప్రభుత్వం లేఖ ద్వారా రాజ్‌భవన్‌కు తెలియచేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకల విషయంలో తెలంగాణ ప్రభుత్వ వైఖరిపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గతేడాది లాగే ఈసారి కూడా పరేడ్ గ్రౌండ్‌లో కాకుండా రాజ్ భవన్ లో నిర్వహించాలంటూ ప్రభుత్వం లేఖ పంపడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కరోనా పేరుతో రిపబ్లిక్ డే వేడుకలు జరపకపోవడంపై గవర్నర్ ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 21న రాజ్ భవన్‌కు లేఖ పంపిన ప్రభుత్వం ఈసారి కూడా రాజ్ భవన్ లోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, గవర్నర్ తమిళిసై జాతీయ జెండా ఎగరవేస్తారని అందులో పేర్కొంది. చీఫ్ సెక్రటరీతో పాటు డీజీపీ ఈ కార్యక్రమానికి హాజరవుతారని లేఖలో స్పష్టం చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో ఈసారి కూడా గవర్నర్ తమిళిసై రాజ్ భవన్ లోనే గణతంత్ర వేడుకలు నిర్వహించనున్నారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఆమె సొంత ఖర్చులతో ప్రత్యేక విమానంలో పుదుచ్చేరికి వెళ్లనున్నారు. అక్కడ రిపబ్లిక్ డే వేడుకల్లో తమిళిసై పాల్గొంటారు. ఇదిలా ఉంటే తెలంగాణలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించకపోవడంపై హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలైంది. రాష్ట్రాలు గణతంత్ర వేడుకలు నిర్వహించి విద్యార్థులను అందులో భాగస్వాములను చేయాలని కేంద్రం సర్క్యులర్ పంపినా కేసీఆర్ సర్కారు దాన్ని బేఖాతరు చేస్తోందని పిటిషన్ లో పేర్కొంది. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను రాష్ట్రం ధిక్కరించడంపై దాఖలైన ఈ లంచ్ మోషన్ పిటిషన్ పై జస్టిస్ మాధవి ధర్మాసనం విచారణ జరపనుంది.



21న రాజ్ భవన్‌కు లేఖ పంపిన ప్రభుత్వం ఈసారి కూడా రాజ్ భవన్ లోనే రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయిం

## గవర్నర్‌ను కట్టడి చేసే కుట్ర: బండి

హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు): కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయం అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. పరేడ్‌గ్రౌండ్‌లో ఏటా నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకలను.. ప్రభుత్వం రద్దు చేయడం రాజ్యాంగ స్ఫూర్తికే విరుద్ధమన్నారు. అంబేద్కర్‌ను అవమానించేలా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గవర్నర్ తన విధులు నిర్వహించకుండా కట్టడి చేయాలనే.. సీఎం కేసీఆర్ చేస్తున్న కుట్రలో భాగమే ఇది అని బండి సంజయ్ పేర్కొన్నారు.



## రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కెసిఆర్

### గణతంత్ర వేడుకలను నిర్వహించకపోవడం దారుణం

### మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ,జనవరి25(ప్రజామంటలు): సీఎం కేసీఆర్ రాజ్యాంగాన్ని అవమానిస్తు న్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించకపోవడం



కేసీఆర్ రాజరికానికి నిదర్శనమని అన్నారు. కోర్టుకు వెళ్లి గణతంత్ర వేడుకలు నిర్వహించాలని చెప్పకోవడంతో పరువు పోయిందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలా వ్యవహరించలేదన్న కిషన్ రెడ్డి.. కేసీఆర్ విచిత్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్వకుంట్ల కుటుంబం కారణంగా రాష్ట్రం పరువుపోతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిజాం ఆలోచనలతోనే ముందుకు వెళ్తున్నాడని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రజా సమస్యలపై పోరాటం కోసం ఏర్పాటు చేసిన ధర్నా చౌక్ ను ఎత్తేసిన సీఎం ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల కార్యకర్తలను అరెస్టులు చేయడం రివాజుగా మార్చుకున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో సభలు, సమావేశాలు, పాదయాత్రలు చేసేందుకు హైకోర్టుకు వెళ్లి పర్మిషన్ తెచ్చుకోవాల్సిన దుస్థితి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని సంప్రదాయాలను పాటించడం లేదని విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం అన్ని రాష్ట్రాల్లో సంప్రదాయంగా వస్తోందన్న కిషన్ రెడ్డి.. కేసీఆర్ సర్కారు మాత్రం గవర్నర్ ప్రసంగం కుండానే బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తోందని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

## బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ముహూర్తం

### ఆయా సంఘాలతో సామూహికంగా భూమిపూజలు

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడి

హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి ముహూర్తం ఖరారయ్యింది. ఫిబ్రవరి 5న కోకాపేట, 6న ఉప్పల్ భగాయత్, పిర్జాదిగూడలో ఆయా సంఘాలతో సామూహికంగా భూమిపూజలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. బుధవారం దామోదరం సంజీవయ్య సంక్షేమ భవన్‌లో 32 బీసీ కుల సంఘాల ప్రతినిధులతో పాటు బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రావెంకటేశం, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పలుధపాలుగా బీసీ సంఘాలతో సమావేశమై 32 బీసీ కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చామని వివరించారు. కోకాపేట్, ఉప్పల్ భగాయత్ లో కేటాయించిన వేల కోట్ల విలువైన 87.3 ఎకరాల్లో అన్ని పనులు పూర్తిచేసుకొని నిర్మాణాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భారత చరిత్రలో ఏ ప్రధాని, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 41 బీసీ కులాల ఆత్మగౌరవం కోసం సీఎం కేసీఆర్ అత్యంత విలువైన స్థలాలను హైదరాబాద్లో కేటాయించారని వివరించారు. ఆర్డర్లు పొందిన సంఘం మార్చి 31లోగా స్లాబులు పూర్తయ్యేలా నిర్మాణాలు ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే అనుమతి పత్రాలు పొందిన ఏ బీసీ కులమైన గడువులోగా ముందుకు రాకపోతే ప్రభుత్వమే నిర్మాణాలను చేపడుతుందన్నారు. మిగతా సంఘాలు సైతం త్వరలో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ అన్ని బీసీ ఆత్మగౌరవ భవనాలు దసరాకు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆత్మగౌరవ భవనాల్లో కళ్యాణవేదికలు, సమావేశ మందిరాలు, విద్యార్థులకు హాస్టళ్లు, రిక్రియేషన్ తదితర అన్ని సదుపాయాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. బీసీ ఆత్మగౌరవ భవనాల ప్రాంగణాల్లో రోడ్లు, విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ తదితర మౌళిక వసతులను సైతం ఈనెలా ఖరులోగా పూర్తి చేసేందుకు అడ్‌హక్ కమిటీలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఏక సంఘంగా ఏర్పడిన బీసీ కుల సంఘాలు నిర్మించుకునే భవనాలకు సైతం శాఖపరంగా అన్ని పనులు చూసుకునేందుకు లైజనింగ్ ఆఫీసర్లను సైతం నియమించామని వివరించారు. నిర్మాణం కోసం ఎలాంటి ఇబ్బందులున్నా సంబంధిత కులసంఘాలు నేరుగా తనను సంప్రదించవచ్చని సూచించారు ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్, ఎమ్మెల్సీ బండాప్రకాశ్, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రావెంకటేశం, రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ నర్సింహారెడ్డి, టీఎస్ఈ డబ్ల్యూఐడీసీ సీఈ అనిల్, రంగారెడ్డి ఈఈ కుమార్ గౌడ్, హెచ్ఎండీఏ డిప్యూటీ ఎస్టేట్ ఆఫీసర్ ముంతాజ్, బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు మల్లయ్య బట్టు, చంద్రశేఖర్, సంధ్య, విమల, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# దొరా!

## నీ గడీల నుండి సంకెళ్లు తెంచుకొని వెళ్లిపోతున్నాను




(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు చేశారు.

ఎమ్మెల్యే వేధింపులు భరించలేక పోతున్నాని,. మీకు పిల్లలు ఉన్నారు,వ్యాపారాలు ఉన్నాయి జాగ్రత్త అని ఎమ్మెల్యే భేదిరించారాని ఆరోపించిన, ఎమ్మెల్యే డబ్బులు కోసం డిమాండ్ చేస్తున్నారని. మేము ఇచ్చుకోలేం మనే మమ్మల్ని తొలగించడానికి కౌన్సిలర్లను వాడుకొంటున్నారని ఆరోపించారు. దొర అహంకారంతో, బీసీ బిడ్డ ఎదుగుతుందని, ఓర్వలేక నాపై కక్ష గట్టారని, ఎమ్మెల్యే అన్ని పనులకు అడ్డొస్తూ, తనకు చెప్పకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేయవద్దని హుకుం జారీ చేస్తున్నాడని ఆవేధనతో చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే తో నరక ప్రాయంగా మున్సిపల్ చైర్మన్ పదవి ఉందని, నడి రోడ్డుపై అమరవీరుల స్థూపం సాక్షిగా నేను అవమానానికి గురయ్యానని, ఎన్ని అవమానాలు చేసినా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లానని, పార్టీకోసం పని చేశానని అన్నారు.

ఎమ్మెల్యే తో పోలిస్తే మున్సిపల్ చైర్మన్ పదవి చిన్నది అంటూ అవమాన పరుస్తూ, తన స్నేహితుడి కోసం కొత్త బస్టాండ్ ప్రాతంలో జంక్షన్ చిన్నగా కట్టిన వ్యక్తి ఎమ్మెల్యే, మూడు సంవత్సరాల నుండి ఆయన నాయకత్వంలో నరకం అనుభవిస్తున్ననాని, చెప్పకుండా వార్డ్ సందర్శన చేసినా కూడా తప్పేనంటూ, ఇష్టం వచ్చినట్లుగా ఎమ్మెల్యే మాట్లాడేవాడని, వార్డులవారిగా సమానంగా వర్క్ కేటాయించినా ఇబ్బందులకు గురి చేసేవారని, ఒక్క పని కూడా నా చేతుల్తో ప్రారంభించకుండా చేశారని శ్రావణి ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాలీలు కొంటె కక్ష పూరితంగా చెప్పకుండా కొన్నామని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారని, కలెక్టర్ ను కూడా కలవవద్దని ఎమ్మెల్యే ఆదేశించారని, మీ రేంజ్ ఎంత ? చిన్న ప్రోటోకాల్ పెట్టుకొని అధికారులను ఎలా కలుస్తారని ఎమ్మెల్యే చాలా ఆగ్రహం వ్యక్తం చేసేవాదని ఆమె అన్నారు. అనుకూలంగా ఉన్న కొద్దీ మంది కౌన్సిలర్లకు లబ్ది చేకూర్చేలా వ్యవహరిస్తూ, అందరి ముందు అవమానించే వారని, జగిత్యాల పట్టణంలో బీసీ మహిళననే ఎమ్మెల్యే కక్ష గట్టారని ఆవేదన చెందారు.



సబ్బండ వర్గాలు రాజకీయాలకు పనికిరారా అని కంటతడి తో ఆవేశంతో, పేరుకే మున్సిపల్ చైర్మన్ అయినా పెత్తనం అంతా ఎమ్మెల్యే దేనని, పార్టీకోసమే పని చేస్తామని పలుసార్లు వేడుకున్న కూడా వినకుండా ఎమ్మెల్యే కక్ష గట్టి, మమ్మల్ని అణచి వేసి, ఈ రోజు జగిత్యాల ఎమ్మెల్యే గెలిచారని, అనేక సార్లు అడిగాం తప్పు ఎక్కడ జరిగింది, సర్దు కుంటామని ప్రాధేయపడినా, పార్టీనుండి వెళ్లగొట్టాలనే ఉద్దేశ్యంతో, తనకు కావల్సిన వారికి లబ్ది చేకూర్చాలనే లక్ష్యంతోనే తనను కావాలనే కార్నర్ చేసి ఏనాటి నా దుస్థితికి కారణమయ్యారని ఏడుతూ చెప్పుకొచ్చారు. .

**అవిశ్వాసం ఎమ్మెల్యే ఆడిన డ్రామా..**

ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి ఈ విధంగాఅవిశ్వాసం డ్రామా ఆడడం, నేను నన్ను తొలగించకుంటే, అందరూ కౌన్సిలర్లతో మూకుమ్మడి రాజీనామాలకు లేఖలు సిద్దం చేయడం ఆయన స్థాయికి తగ్గట్టుగా లేదని విమర్శించారు. కమిషనర్ ను బెదిరించి, సస్పెండ్ చేస్తాను అని హెచ్చరించడంతోనే ఆయన లీవ్ పై వెళ్లిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బెదిరిస్తున్నారని, జిల్లా ఎస్పీ నా కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు. ఎమ్మెల్యే తో మాకు ఆపద ఉందని. మా కుటుంబానికి ఏమైనా జరిగితే సంజయ్ కుమార్ కారణం అవుతారని ఆవేదన వ్యక్తంచేశారు. రక్షణ కల్పించాలని జిల్లా ఎస్పీకి వేడుకొన్నారు. ఎమ్మెల్యే అడ్డుపడ్డా అభివృద్ధి వైపే ఉన్నామని, నాకు మాట్లాడే స్వేచ్ఛ కూడా ఎమ్మెల్యే ఇవ్వలేదని, ఆయన స్క్రిప్ట్ ఏ చదవాలన్నయ ఆయన అనుమతి ఈసుకోవాలని, ఎమ్మెల్సీ కవితను కానీ, ఇతర మంత్రులను కానీ కలవకూడదని, . కేటీర్ పేరు కూడా ప్రస్థావించకూడదని హుకుం జారీ చేశారని, మానసికంగా ఎమ్మెల్యేతో నరక యాతనకు గురి అయ్యామని ఆమె చెప్పారు.

**కవితక్క మానుషలమనే కక్ష**

నిజామాబాద్ ఎమ్మెల్సీ కవిత అక్క మనుషలమని ఎమ్మెల్యే అణిచివేత గురి చేస్తున్నారని, తమను, తమ కుటుంభాన్ని ఆశీర్వదించడానికి ఎమ్మెల్సీ కవిత మా ఇంటికి వస్తే, భరించలేని ఎమ్మెల్యే, ఆ విషయం మనసులో పెట్టుకొని పరోక్షంగా వేధింపులకు గురిచేశాడని, ఆ వేధింపులు భరించే శక్తి నశించి, ఇప్పుడు రాజీనామా చేస్తున్నట్లు బోగ శ్రావణి ప్రకటించారు. సహకరించిన ముఖ్యమంత్రి సీఎం, కేటీర్, కవిత అక్క, కొప్పుల ఈశ్వర్‌కి, ఎమ్మెల్సీ రమణ అందరికి ధన్యవాదములు తెలిపారు.ప్రస్తుతానికి పదవికే మాత్రమే రాజీనామా చేస్తున్నాయనని, పదర్టీలోనే కొనసాగుతానని, పార్టీకి రాజీనామా చేసే ఉద్దేశం లేదని మున్సిపల్ చైర్పర్సన్ భోగ శ్రావణి ప్రకటించారు.

**ఫలించని పార్టీ అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ రమణల సంధి యత్నాలు - మూకుమ్మడి రాజీనామ్కు కౌన్సిలర్ల బెదిరింపు**

కౌన్సిలర్లు ఇచ్చిన అవిశ్వాస నోటీసు తరువాత ఎమ్మెల్సీ ఎల్. రమణ హైదారాబాద్ నుండి వాచీ, జిల్లా పార్టీ అధ్యక్షులు, కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుతో కలిసి మంగళవారం సాయంత్రం పార్టీ ఆఫీసులో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చైర్పర్సన్ శ్రావణిల మధ్య సయోధ్య కుదుర్చాలని ప్రయత్నించారు. కానీ ఎమ్మెల్యే ఆ సమావేశానికి దుమ్మాకొట్టారు. ఈ ఇద్దరు నాయకులు శ్రావణితో మాట్లాడి, సర్దుక పోవాలని నచ్చచెప్పారు. రాత్రి ఎల్. రమణ ఇంట్లో శ్రావణి- సంజయ్ కుకార్ ఇంట్లో మంటలనాలు జరిపారు. అలాగే బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు చైర్పర్సన్, ఎమ్మెల్యే, కౌన్సిలర్లతో పత్రికా సమావేశం పెట్టి, అంతా సర్దుకపోయామని, సమస్యల పరిష్కారం కుదిరిందని చెప్పాలని ఎమ్మెల్యే నిర్ణ్ధించి అందరికీ సమాచారం కూడా ఇచ్చారు.

కానీ, శ్రావణిని చైర్పర్సన్ గా కొనదాగిస్తే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామంటూ, కొంత మంది కౌన్సిలర్లు ఎమ్మెల్యేను కలిసి నట్లు తెలుస్తుంది. ఒకసారి అవిశ్వాసం పెదుతామని చేపి మళ్ళీ ఆమెతో సయోధ్య అంటే కుదరని ఎమ్మెల్యేను బెదిరించినట్లు సమాచారం. గతంలో చైర్పర్సన్ పదవిని ఆశించి భంగపడ్డ కౌన్సిలర్ల భర్తల బెదిరింపుల రాజీనామాల విషయం తెల్సిన శ్రావణి,ఇక లాభం లేదనుకొనే రాజీనామా చేసినట్లు తెలుస్తుంది.

**ఆశావాహులు అనేకులే?**

నిజంగా చైర్పర్సన్ రాజీనామాను పార్టీ ఆమోదించితే, కొత్తగా ఎవరిని చైర్పర్సన్ గా ఎన్నుకోంటారనే విషయంలో పార్టీ ఏ నిర్ణయం తీసుజ్కోకున్నా, గతంలో పదవి ఆశించిన కౌన్సిలర్ల భర్తలు రంగంలోకి దిగి, పదవి దక్కించుకోవడానికి బేరసారాలు మెదలెట్టినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం రంగంలో ఆడువాల జ్యోతి లక్ష్మణ్, సమిండ్ల వాణి శ్రీనివాస్, బండారు రజని నరేందర్ లతో పాటుగా మొదటి నుండి తెరాస పార్టీ కొరకు కృషి చేసిన పల్లెపు రేణుకా మొగిలి పోటీ పడుతున్నాల్టు తెలుస్తుంది.

మంగళవారం రోజున ఎల్ రమణకు అత్యంత సమీప నాయకుడైన ఒక కౌన్సిలర్ ఇంట్లో సమావేశం అయిన కౌన్సిలర్లు పదవి దక్కించుకోవడానికి ఎంత ఖర్చు కావచ్చు, ఎవరు ఎంత ఖర్చు చేయగలరనే విషయంలో క్షుణ్ణంగా చర్చినట్లు తెలుస్తుంది. అలాగే గతంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన సమిండ్ల శ్రీనివాస్ భార్య పోటీ చేయడానికి ఇష్టపడకున్నా, ఛైర్మన్ పదవి ఇస్తామని ఆశ చూపి పోటీ చేయించారని ప్రచారం లో ఉంది. చైర్పర్సన్ పదవి రాక పోవడంతో ఆయన రాజీనామా చేస్తానని బెదిరించినట్లు ప్రచారం లో ఉంది. అలాగే పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఆడువాల జ్యోతి కూడా మొదటి నుండి చైర్పర్సన్ పదవిని ఆశించారు. మున్నూరు కాపు సామాజిక వర్గానికి బండారు రజని కూడా చైర్పర్సన్ పదవిని ఆశించింది. వీరంతా ఎన్నికలకు ముందు వేరే పార్టీలో ఉన్నా, వీరిని ఏదో ఆశతో తెరాస ఆకర్షించింది. గతమలో కౌన్సిలర్లు గా ఉన్న వీరి భర్తలు, తమ వార్డులు మహిళలకు రిజర్వ్ కావడం, చైర్పర్సన్ పదవి బీసీ మహిళలకు కేటాయించడంతో ఎంతో ఆశగా వీరు పార్టీలో చేరారు. అయినా వీరికి అప్పుడు నిరాశే మిగిలింది. ఇప్పుడు మళ్ళీ అవకాశం ప్రస్తుత చైర్పర్సన్ బోగ శ్రావణి రాజీనామా రూపంలో వచ్చింది. కానీ ఈ పదవికి ఎవరిని అధిష్టానం ఎంపిక చేస్తుందో,లేక ఎవరు ఎక్కువమంది కౌన్సిలర్ల మద్దతు కూడా గట్టుకొంటారో నానని అందరూ ఎదిరిచూస్తున్నారు.

**కొత్తగా రంగంలోకి ఒడ్డెర సామాజిక వర్గానికి చెందిన పల్లెపు రేణుకా మొగిలి తెరపైకి**

వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఉంటూ, తెలంగాణ ఉద్యమంలో తెరాస కండువా కప్పుకొని అందరికన్నా ముందు నడిచిన పల్లెపు మొగిలి, స్థానికి రాజకీయ సమీకరణల వల్ల, అధికార పార్టీ అభ్యర్థిగా కాకున్నా, అత్యధిక మెజారిటీతో తన భార్య పల్లెపు రేణుకను కౌన్సిలర్ గా గెలిపించుకొన్నారు. మొదటి నుంచి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను అంటీ పెట్టుకొని ఉంటున్న ఈయన కూడా ప్రస్తుతం చైర్పర్సన్ పదవిని ఆశిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్నో వెనుకబడిన సామాజిక వర్గాల వారికి ఎన్నో పదవులు ఇచ్చినా, ఒడ్డెర సామాజిక వర్గానికి ఎలాంటి పదవి ఇవ్వలేదని, జగిత్యాల చైర్పర్సన్ పదవి ఇస్తే రాష్ట్రం మొత్తానికి, ఈ సామాజిక వర్గానికి దొరికిన గౌరవంగా భావిస్తారని ప్రచారం చేస్తున్నారు. పల్లెపు మొగిలి కూడా ఎమ్మెల్సీ కవితకు మొదటి నుండి దగ్గరగా ఉంటూ, రాష్ట్రం మొత్తంలో ఒడ్డెర సంఘ మద్దతు పార్టీకి కూడగట్టడంలో ముందుంతున్నాడు. అలాగే గత హైదారాబాద్ మున్సిపాల్ ఎన్నికల్లో కూడా తీవ్రంగా కృషిచేసి, కొన్ని బస్తిలలో పార్టీకి లాభం చేకూర్చినట్లుగా చెప్పుకొంటున్నారు. టీ కప్పులో తూఫానులా ముగిసి పోతుందనుకొన్న జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ పదవి, కొత్త కొత్త మలుపులు తిరుగుర్తు చతుర్ముఖ పోటీకి తెరలేపిండి అనుకొంటున్నా, తెల్లవారే సరికి అధిష్టాన వర్గం ఎలాంటి నిర్ణయం తీసుకొంటుందోనని, ఎలాంటి కొత్త నాటకానికి తెరలేస్తుందో తెలియని అయోమయంలో కౌన్సిలర్లు ఎవరి ప్రయత్నాలు వారు చేసుకొంటున్నారు. ఈ నాటకంలో నష్టపోతుంది మాత్రం ఎమ్మెల్యే సంజయ్ కుమార్, పార్టీ ప్రతిష్టే నాని పరిశీలకులు భావిస్తున్నారు.

## ఎమ్మెల్యే సంజయన్న అందరివాడు

(మొదటి పేజీ తరువాయి)

సమావేశానికి వస్తారని చెప్పినా జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ హాజరు కాలేదు. గత మూడు సంవత్సరాలుగా లేని ఎమ్మెల్యే లోని లోపాలు, దొరతనం ఇప్పుడే గుర్తొచ్చిందానాని, వేరే పార్టీలోకి వెళ్ళి వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీచేయాలని అత్యాశతోనే సంజయ్కుమార్ పై లేనిపోని అసత్య ఆరోపణలుయను చేసిన బోగ శ్రావణి తన మాటలను వెనిక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాలు ఒకే కుటుంభంలా ఉన్న కౌన్సిలర్లలో ఏవో చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని తీర్చి, అందరినికలపడానికి మధ్యాహ్నం రెండు గంటలకు పార్టీ జిల్లా ధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ ఎల్.రమణ,లతో ఎమ్మెల్యే స్సాజయ్ కుమార్ సమావేశం ఏర్పాటుచేస్తే అంతకు ముందే రాజీనామా చేయడంలో ఆంతర్యమేమిటని, ఎమ్మెల్యే లో తప్పులున్తే ఇన్నాళ్ళు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్న్రించారు. ఈ సమావేశంలో ఆడువాల జ్యోతి, శ్రీలత, బాల లతా, ఆవారి శివకేసరి బాబు, వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, సమిండ్ల వాణి, బండారు రజని, తదితర కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు కెసిఆర్ గణతంత్ర శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి..

అని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి పెద్దదైన మహోన్నత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ నిర్మాతల కృషిని ఈ దేశ ప్రజలు స్మరించు కుంటారు. గుల్ దస్తా మాదిరి విభిన్న సామాజిక సంస్కృతులు, సాంప్రదాయాలు, భాషలు, ఆచారాలతో భిన్నత్వంలో ఏకత్వమే దేశ ప్రధాన లక్షణం అని కేసీఆర్ పేర్కొన్నారు. దేశంలో ఫెడరల్ స్ఫూర్తి పరిఢవిల్లితేనే ప్రగతిపథంలో పయనిస్తాం అని చెప్పారు. పవిత్ర రాజ్యాంగాన్ని ప్రతీ పౌరుడు క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలి. ఆశయాలను సాధించేందుకు మరింతగా కృషి చేయాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## గణతంత్ర దినోత్సవ పోలీస్ పురస్కారాల ప్రకటన

మొదటి పేజీ తరువాయి..

పతకాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరికి రాష్ట్రపతి పోలీసు పతకం (పీపీఎం), 15 మందికి విశిష్ట సేవా పతకాలు ప్రకటించారు. తెలంగాణలో ఇద్దరికి రాష్ట్రపతి పోలీసు పతకం (పీపీఎం), 13 మందికి పోలీస్ విశిష్ట సేవాల పతకాలు (పీఎం) అందించనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి అదనపు డీజీ అతుల్ సింగ్, 6వ బెటాలియన్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సంగం వెంకటరావు, తెలంగాణ నుంచి అదనపు డీజీ అనిల్ కుమార్, 12వ బెటాలియన్ అదనపు కమాండెంట్ బఅంగి రామకఅష్ణ రాష్ట్రపతి పతకాలు అందుకోనున్నారు. గ్యాలంట్రీ పతకాలను దక్కించుకున్న 140 మందిలో అత్యధికంగా ... 48 మంది సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు. మహారాష్ట్ర నుంచి 31 మంది, జమ్మూ కాశ్మీర్ నుంచి 25, ఝార్ఖండ్ నుంచి 9, ఢిల్లీ నుంచి 7, ఛత్తీస్‌గఢ్ నుంచి ఏడుగురు పోలీసులకు గ్యాలంట్రీ పురస్కారాలు దక్కాయి. ఈసారి అత్యున్నత రాష్ట్రపతి పోలీసు మెడల్ ఫర్ గ్యాలంట్రీ (పీపీఎంజీ) పురస్కారం.. పోలీసు దళాల్లో ఎవరికీ ప్రకటించలేదు.

### విద్యుత్ ఏసీడీ చార్జీల పేరిట

## పేదోడి జేబుకు చిల్లు

మొదటి పేజీ తరువాయి..

మోపారు' అని రేవంత్ తన లేఖలో పేర్కొ న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని ఊరువాడ డబ్బాకొట్టుకుంటున్న కేసీఆర్.. పరిపాలనలో విద్యుత్ సంస్థలు 60 వేల కోట్ల నష్టాల్లోకి ఎందుకు వెళ్లాయో చెప్పాలని రేవంత్ డిమాండ్ చేశారు. ప్రభుత్వమే 20 వేల కోట్ల మేర బకాయి పడిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.. కరోనా దెబ్బ, ఇంధన ధరలు, నిత్యావసరాల రేట్లు పెరుగుదలతో ప్రజలు అల్లాడుతుంటే విద్యుత్ డిపాజిట్ల పేరుతో ప్రభుత్వమే పేద, మధ్యతరగతి ప్రజలను దోచుకోవడానికి తెగబడటం క్షమించరాని విషయం అన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ కార్యచరణ తీసుకుంటుందని రేవంత్ హెచ్చరించారు.

## పట్టణాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్

మొదటి పేజీ తరువాయి..

మూడు కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే భవనాల విషయంలో మంత్రులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ భవనాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించగా.. ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలను కమిటీ సూచించనున్నది. అలాగే అగ్నిమాపకశాఖకు భారీగా నిధులు కేటాయించాలని, ఈ బడ్జెట్‌లోనే కేటాయించాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే అగ్నిపకశాఖ ప్రస్తుతం ఉన్న చట్టానికి సవరణలు చేయాలి నిర్ణయానికి వచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఫైర్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాన్నారు. అగ్ని ప్రమాదాల నివారణలో ప్రభుత్వం చేపట్టే చర్యల్లో భవన యజమానులను భాగస్వాములను చేయాలని సూచించారు. ÷ర్ సేఫ్టీ పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రస్తుత ఫైర్ సేఫ్టీ చట్టాలను మార్చాలన్నారు. ఫైర్ సేఫ్టీ విషయంలో సాంకేతికతను వినియోగించుకునే అంశాలను పరిశీలించాలని, విదేశాల్లో ఫైర్ సేఫ్టీపై అధ్యయనం చేయాలన్నారు. అవసరమైన ఆధునిక సామగ్రి అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అత్యవసర సామగ్రికి సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న రాహుల్ యాత్ర

### ప్రతికూల వాతావరణంలోనూ నడక సాగించిన రాహుల్

### యాత్రకు నేడు సెలవు..తిరిగి 27న ప్రారంభం

జమ్మూ,జనవరి25(ప్రజామంటలు): రాహుల్ గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' బుధవారంతో 131వ రోజుకు చేరుకుంది. చివరి మజిలీగా జమ్మూకశ్మీర్‌లో కొనసాగుతున్న ఈ యాత్రకు వాతావరణ ప్రతికూలతలు ఏర్పడుతున్నాయి. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో యాత్రకు 26వ తేదీ గురువారం ఒకరోజు విశ్రాంతి ప్రకటించారు. తిరిగి యాత్ర 27వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని పార్టీ కార్యదర్శి జైరామ్ రమేష్ ఓ ట్వీట్‌లో తెలిపారు.బుధవారం ఉదయం కూడా అనుకున్న సమయానికి ఒక గంట ఆలస్యంగా 9 గంటల ప్రాంతంలో రాంబన్ నుంచి



బనిహాల్ వరకూ యాత్ర మొదలైంది. అయితే, మార్గంలో భారీ వర్షాలు, కొండ చరియలు విరిగిపడుతుంటడంతో హైవేలపై రాకపోకలు రద్దు చేశారు. దీంతో మధ్నాహం నుంచి ముందుకు వెళ్లాల్సిన యాత్ర వాయిదా పడింది. ఉదయం వర్షం కురుస్తున్నప్పటికీ రైన్ కోట్ వేసుకుని రాహుల్ యాత్రను కొనసాగించడంతో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, మద్దతుదారులు త్రివర్ణ పతాకాలతో ఆయనకు స్వాగతం పలికారు. జమ్మూకశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు వికార్ రసూల్ వని, ఇతర నేతలు రాహుల్‌తో పాదయాత్రలో పాల్గొన్నారు. గత ఏడాది సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమైన భారత్ జోడో యాత్ర జనవరి 30న శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ క్రికెట్ స్టేడియంలో జరిగే భారీ ర్యాలీతో ముగియనుంది.

# దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలి

**జనగామ జనవరి 25 (ప్రజామంటలు):** కులవ్యక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని బుధవారం ఏవో మన్సూరికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు



తుటి దేవదానం, బొట్ల శేఖర్ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా గాని దళితులకు ఏ విధమైన ఉపాధి లేక కూలి పని చేసుకుంటూ పెయింటింగ్ వర్కర్లుగా ఉంటూ వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషిస్తున్న వారికి ప్రభుత్వం నుండి ఏ విధమైన లబ్ధి చేకూరలేదని అన్నారు. ప్రభుత్వం మంచి సదుద్దేశంతో దళితులందరూ అభివృద్ధిలోకి రావాలని దళిత బంధు అమలు చేస్తున్న కొంతమంది స్వార్థపూరితంగా వ్యవహరిస్తూ అసలైన నిరుపేదలకు చెందకుండా పక్కదో పట్టిస్తున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు దళిత బంధు ఇచ్చి అభివృద్ధికి పునాదులు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి, పట్టణ కార్యదర్శి బొట్ల శ్రావణ్ కుమార్, సిఐటియు నాయకులు గంగరబోయిన మల్లేష్, రాజ్, కెవిపిఎస్ నాయకులు బండ నాగరాజ్, బండ శ్రీనివాస్, నల్ల ప్రణయ్, జిల్లపెల్లి పవిత్ర, పసుల శోభ పాల్గొన్నారు.

# మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా ప్రభుదాస్

**భీమదేవరపల్లి జనవరి 25 (ప్రజామంటలు):** మండల పాస్టర్స్ ఫెలోషిప్ లో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన నూతన కార్యవర్గం ఎన్నిక చేయబడింది. ప్రెసిడెంట్ గా పి. ప్రభుదాస్ ను ఎన్నుకున్నారు. ప్రభుదాస్ గట్ల




నర్సింగాపూర్ చర్చిలో క్రీస్తు పరిచర్యలో సేవలు అందిస్తున్నారు. వైస్ ప్రెసిడెంట్ గా ఎ. యోనా, సెక్రటరీ కె. సదానందం, ట్రెజరర్ వి. మార్క్, జాయింట్ సెక్రటరీ ఎ. సీమోన్, జాయింట్ ట్రెజరర్ టి. సుజిత్, ఎక్స్యూటివ్ మెంబర్స్ జీ. డేవిడ్, టి. నందయ్య, ఎం. ఎలిసబెత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల పాస్టర్స్, క్రైస్తవ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని బిజెపి డిమాండ్

**జనగామ జనవరి 25 (ప్రజామంటలు):** బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చా జిల్లా ఇంచార్జి ఉడుగుల రమేష్ అన్నారు.



బుధవారం జనగామలో జరిగిన ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశానికి మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ అధ్యక్షతన రమేష్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను ఉపయోగించుకుంటున్నారు తప్ప అభివృద్ధి చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో కుల వృత్తులను నిర్వీర్యం పరుస్తున్నారని, ఈ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని, ప్రతి బడ్జెట్లో బీసీల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారే తప్ప వాటిని ఉపయోగించడం లేదని, బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ మంత్రిత్వ శాఖ పేరుకు మాత్రమే ఉన్నది తప్ప అభివృద్ధి ఏమి లేదు గత రెండు సంవత్సరాలుగా బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేదని, విద్యార్థులు రాబోయే కాలంలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈనెల 28న వరంగల్ లో జరుగు ఒకరోజు శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సందీప్ రాజు, కాసుల శీను, సాయి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కేంద్రాన్ని సందర్శించిన జడ్పిటిసి, ఎంపీడీవో

**భీమదేవరపల్లి జనవరి 25 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని జెడ్పిటిసి వంగర రవీందర్, ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా



జెడ్పిటిసి మాట్లాడుతూ, కంటి వెలుగు ఒక అద్భుత పథకమని, ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకుని అంధత్వాన్ని తరిమికొట్టాలని అన్నారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ, ప్రజలందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ములకలూరు గ్రామపంచాయతీ ఈవో పూర్ణచందర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 26 జనవరి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

**హైద్రాబాద్ జనవరి 25 (ప్రజామంటలు):** స్వాతంత్ర్యం పొందిన భారత ప్రజల కోసం అంతదాకా అమలులో ఉన్న 1935 రాజ్యాంగాన్ని స్వతంత్ర దేశానికి అనువుగా రాజ్యాంగ పరిషత్ చర్చల ద్వారా తుది రూపు ఇచ్చి 26 నవంబర్ 1949 న ఆమోదించుకుని 26 జనవరి నుంచి అమలులోకి తెచ్చుకున్నాం. రాజ్యాంగ.డ్రాఫ్టు కమిటీ చైర్మన్ గా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర నిర్వహించారు. సార్వత్రిక ఓటు హక్కు ఏర్పడింది. ఈ రాజ్యాంగం ద్వారా మనుషులందరు సమానమని గుర్తించబడ్డారు. అంతకు ముందు మనుషులు జోరు సమానంగా గుర్తించబడలేదు. ఈ రాజ్యాంగ నిర్మాణంలో ఎన్నో సంస్థానాల వుండి ప్రాతినిధ్యం ఉన్నప్పటికీ అతి పెద్దదైన నైజాం రాజ్య ప్రజల ప్రాతినిధ్యం లేదు. 1950 జనవరి 26 నుండి ప్రజల సార్వత్రిక ఓటు హక్కుతో ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఇలా ప్రజలు అత్యున్నత అధికారులయ్యారు. వారు చట్టసభలకు ప్రతినిధులను ఎన్నుకుంటారు. చట్ట సభలు ప్రభుత్వం చెప్పింది ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అమలు చేస్తారు. ఇవి రెండు రాజ్యాంగ లక్ష్యాలకనుగుణంగా పని చేస్తున్నాయి లేదోనని న్యాయం వ్యవస్థ పర్య వేక్షిస్తుంది. ఇలా చట్ట సభల కన్నా న్యాయ వ్యవస్థ అత్యున్నతమైనది. అయితే ప్రజలు అంతకన్నా అత్యున్నతమైన వారు. తీర్పులను న్యాయమూర్తులను గౌరవించాలి అంటారు. తీర్పులు న్యాయ మూర్తులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. న్యాయమూర్తులు ప్రజలచేత ఎన్నుకోబడాలి. రాజ్యాంగం న్యాయవాదుల, న్యాయ మూర్తుల చేతిలో కీలు బొమ్మ కాకూడదు. ఎట్లా పడితే అట్లా సాగదీసే రబ్బరు కాకూడదు. ఈడయబల్యూఎస్ రిజర్వేషన్లకు ఏ ప్రాతిపదిక లేదు. 50 శాతం గల బీసీలకు మహిళలకు చట్టసభల్లో పరిపాలన వ్యవస్థలో సైన్యంలో న్యాయవ్యవస్థలో ప్రాతినిధ్యం కల్పించలేని చట్ట సభలు న్యాయ వ్యవస్థ అసమర్థమైనవి. సామాజిక వర్గాలు , వైవిధ్యం, డైవర్సిటీ ప్రాతినిధ్యం అమలైనపుడే అపుడే రిపబ్లిక్ దే కు గణతంత్ర దినోత్సవానికి సార్థకత.



అంతేకాదు భారత రాజ్యాంగానికి మూడు ముఖ్యఅంగాలు 1. చట్ట సభలు 2. పరిపాలన వ్యవస్థ, 3. న్యాయ వ్యవస్థ . ప్రస్తుతం చట్ట సభలలోనే ప్రజల ప్రాతినిధ్యం ఉంది. మిగతా రెండు అందాలలో కూడా ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రాతినిధ్యం కలిగించినపుడే నిజమైన ప్రజాస్వామ్యం. అంతదాకా మన దేశంలో మూడింట ఒక వంతు మాత్రమే ప్రజాస్వామ్యం కొనసాగుతున్నది. పేదరికం లేని నిరుద్యోగం లేని ఇంద్రుడికి కనీసం వెయ్యి చదరపు అడుగుల ఇల్లు కరెంటు మంచినీరు ఉచిత ఉన్నత విద్య వైద్యం జీవన ప్రమాణాలు మెరుగుదలగు అన్ని రంగాల్లో ప్రాదేశిక నియోజకవర్గాల వారీగా ప్రాతినిధ్యం, జనాభా ప్రాతిపదికన సామాజిక వర్గాల ప్రాతినిధ్యం సాధించినపుడే నిజమైన పూర్తి స్థాయి గణతంత్ర దేశంగా భారతదేశం వికాసం చెందుతుంది. అందుకు ప్రజలు సంకల్పసిద్ధికై కృషి చేయాలి.

బి.ఎస్. రాములు
తెలంగాణ ఉద్యమకారులు,
భారత రాజ్యాంగ వ్యాఖ్యాత

# ఓటుహక్కు పౌరుని చేతిలో వజ్రాయుధం

**జనగామ జనవరి 25 (ప్రజామంటలు):** జనగామ ధర్మకంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ శతి నందిని పటేల్ ఆధ్వర్యంలో 13వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ 17 సంవత్సరాలు నిండిన విద్యార్థులు అందరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. జాతీయ సేవా పథకం మొదటి యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ వాలంటీర్స్ ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పరిరక్షణకు ఓటు పట్టుకొమ్మలాంటిదని తెలిపారు. జాతీయ సేవా పథకం రెండో యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ విద్యార్థుల చేత ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. పౌర శాస్త్ర అధ్యాపకులు కాపర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటరు దినోత్సవ ప్రాధాన్యతను, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు యొక్క విలువను. వివరిస్తూ ఓటు హక్కును వజ్రాయుధంగా అభివర్ణిస్తూ దీనిని అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రవేశపెట్టడం అనేది భారతదేశ రాజ్యాంగం గొప్ప లక్షణంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వేముల శేఖర్, మహమ్మద్ అఫ్జల్, లైబ్రేరియన్ రంగన్న, డా. సవ్వాసి శ్రీనివాస్,



అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి ర్యాలీని నిర్వహించారు.

## గాంధీ అలుమ్నిలో నేటి నుంచి
# 3 రోజుల పాటు సీపీఆర్‌పై అవేర్నేస్

**సికింద్రాబాద్ జనవరి 25 (ప్రజామంటలు):** గాంధీ మెడికల్ కాలేజీ అలుమ్నీ అసోషియేషన్, గ్లోబల్ అలియన్స్, అమెరికన్ హర్ట్ అసోషియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గాంధీ ఆవరణలోని అలుమ్నీ భవనంలో ఈనెల 26వ తేది నుంచి మూడు రోజుల పాటు కమ్యూనిటీ హ్యాండ్స్ ఆన్ కార్డియోపల్మనరీ రిసక్టేషన్ (సీపీఆర్) అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈమేరకు నిర్వాహకులు బేసిక్ లైఫ్ సపోర్ట్ పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఇండియాలో ప్రతి సంవత్సరం లక్ష మందిలో 4280 మంది సడెన్ కార్డియాక్ అరెస్ట్ వలన మరణిస్తున్నారని, ఈ మరణాల శాతాన్ని తగ్గించేందుకు సీపీఆర్ అవగాహన కార్యక్రమాలను గత ఐదేళ్ల నుంచి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు డాక్టర్ మహేశ్వర్, రవీందర్ సురకంటి, రాజశేఖర్‌లు తెలిపారు. అకస్మాత్తుగా కుప్పకూలడం, అపస్మారకస్థితికి వెళ్లడం, శ్వాస అందకపోవడం, నాడీ కొట్టుకోకపోవడం, ఛాతీలో నొప్పి, తలతిప్పడం తదితర లక్షణాలు గుండెపోటుకు దారితీయవచ్చని వివరించారు. సడెన్ కార్డియాక్ అరెస్ట్ అయితే 108కి కాల్ చేస్తే అంబులెన్స్ వచ్చేలోగా మృతి చెందే అవకాశం ఉందని, దీన్ని నివారించేందుకు మన చేతులతో సీపీఆర్ ప్రక్రియ చేపట్టి బ్రతికించవచ్చన్నారు. బలంగా, వేగంగా ఛాతీ మధ్యలో నిమిషానికి వంద నుంచి 120 సార్లు, 5 సెంటీమీటర్ల లోతులో మర్ధన చేయడాన్నే సీపీఆర్ అంటారని తెలిపారు. బేసిక్ లైఫ్ సపోర్ట్ (బీఎల్ఎస్), సీపీఆర్‌లపై సుమారు 25వేల మందికి శిక్షణ ఇచ్చామని, ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజుల పాటు



నిర్వహించే ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రాం లో 10వేల మందికి అవగాహన కల్పించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఉచిత అవగాహన కార్యక్రమం సుమారు గంట సమయం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి పునర్జన్మ ప్రసాదించాలని నిర్వాహకులు కోరారు.

# విద్యార్థులకు క్విజ్ పోటీ నిర్వహణ

**తరిగొప్పుల జనవరి 25 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర పాఠశాలలో బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పరీక్షా పే చర్చ పోటీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బెజాడి బీరప్పలు పాల్గొని మాట్లాడుతూ.... ప్రధాని మోడీ ఈనెల 27న జరిపే పరీక్షా పే చర్చ కార్యక్రమ అవగాహనలో విద్యార్థులకు విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆడుతూ, పాడుతూ విషయ పరిజ్ఞానం కోసం చదివి పరీక్షలు రాయాలన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు అంతర్జాలంలో, ప్రసార మాధ్యమాలను అనుసరిస్తూ విషయాలను తెలుసుకోవాలనుకుంటున్నారు కానీ గూగుల్ కన్నా గురువే మిన్న అనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు. రాబోయే రోజుల్లో నూతన విద్యా విధానాన్ని అమలు చేస్తూ భారతదేశన్ని విశ్వ వ్యాప్తంగా పరిచయం చేసుకోబోతున్నామన్నారు. క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు మరియు పాల్గొన్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్, పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రధానోపాధ్యాయులు రామ్ చందర్, ఉపాధ్యాయ బృందం, నాయకులు అఫ్జల్ పాషా, ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, ఎర్రవెల్లి ప్రతాప్, మేకల కిష్టయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం జోగినిపల్లి గ్రామములో వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సావాలలో పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. పాల్గొన్న సర్పంచ్, ఎంపీటీసి ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచులు, వార్డ్ మెంబర్లు పార్టీ కార్యకర్తలు, కులసంఘ సభ్యులు.



# అంధత్వాన్ని రూపుమాపేందుకు కంటి వెలుగు

**జనగామ జనవరి 25 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలోని రెండో వార్డ్ లో కంటి వెలుగు కేంద్రాన్ని చైర్ పర్సన్ పోకల జమున, వైస్ చైర్ పర్సన్ మేకల రాంప్రసాద్, స్థానిక కౌన్సిలర్ అనిత వాంకుడోత్



ప్రాజెక్టు ఆఫీసర్ లతో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాట్లాడుతూ అంధత్వాన్ని రూపుమాపేందుకు కంటి వెలుగు కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని అన్నారు. కంటి వెలుగు కార్యక్రమానికి వార్డు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, ప్రజలు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భా.జ.పా. లో చేరిన దాదాపు 200 మంది గ్రామ ప్రజలు, యువత

**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుడుతాడి చిరంజీవి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, సూర్యాపేట జిల్లా పార్టీ ఇంచార్జి చాడ శ్రీనివాస్ రెడ్డి



మరియు వృక్ష ప్రసాద దాత, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గార్ల సమక్షంలో దాదాపు 200 మంది గ్రామ ప్రజలు ,యువత భారతీయ జనతా పార్టీలో చేరినారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జనగాని కిష్టయ్య, మండల ఉపాధ్యక్షులు పల్లెపాటి మధుకర్, అడేపు కపివర్ధన్, అరెపల్లి వినోద్, నాయకులు సోలేంకి రాజేశ్వర్ రావు, దండేపల్లి గ్రామ శక్తి కేంద్ర ఇంచార్జి రమణాచారి, బూత్ అధ్యక్షులు వంగ రవీందర్, తిరుపతి, శంకర్, కృపాకర్, మరియు,, జిల్లా పార్టీ కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, బిమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్వి రాజ్, నాయకులు ఉసకోయిల ప్రకాష్, మణిక్యపూర్ ఎంపీటీసీ గోపి శర్మ, వాంకే రవీందర్, గోపి కృష్ణ, రాజు, పాటి భగవాన్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## "ప్రజామంటలు జాతీయ దినపత్రిక" నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన.... హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

**చిగురుమామిడి జనవరి 25 (ప్రజామంటలు):** పత్రికలో వార్తలు రాయడంలో ముందుంది ప్రజామంటలు తెలంగాణ జాతీయ దినపత్రిక అని కొనియాడారు ప్రజా మంటలు దినపత్రిక పాఠకుల మన్నలను



పొందుతూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మానవీయ కథనాలు ప్రచురించడంలో సాటిలేని పత్రిక ప్రజామంటలు అని పేర్కొన్నారు. ప్రజామంటలు దినపత్రిక తమదైన శైలిలో వార్తలను ప్రచురిస్తు అందరి మన్ననలు పొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల రిపోర్టర్ సొన్నాయిల భరత్, ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ గీకుర్ రవీందర్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథ్ రెడ్డి, బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, కంది రాజశేఖర్ రెడ్డి, చెప్పాల నారాయణరెడ్డి, బెజ్జంకి రాంబాబు, మరెళ్ల చంద్రయ్య, చెప్పాల వంశీధర్ రెడ్డి, ఎండీ ఆఫీస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబీకులను పరామర్శించిన బిజెపి నాయకులు జెఎస్ఆర్

**ఎల్కతుర్తి జనవరి 25 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి. మండల కేంద్రంలో ఇటీవల



అనారోగ్యంతో మరణించిన కళ్లెపు భాగ్యలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నాయకులు వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి. ఆమె మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర విలువలను కాపాడుకుందాం!

రాజ్యాంగాన్ని సుప్రీం హైజాక్ చేస్తోందని ఇటీవల కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్ రిజిజు చేసిన వ్యాఖ్యలు ఆశ్చర్యంగానూ..ఆందోళన కలిగించేవిగానూ ఉన్నాయి. నిజానికి రాజ్యాంగాన్ని హైజాక్ చేసి తమ ఇష్టాను సారంగా పాలన సాగిస్తున్న నేతలు ఇలా మాట్లాడడం సరికాదు. ప్రభుత్వాలు విఫలం అయినప్పుడు.. తప్పుడు దారిలో నడుస్తున్నప్పుడు..ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో మన ప్రజాస్వామ్యం మనగలుగుతోంది. సుప్రీం అప్పుడప్పుడు కొరడా ఝుళిపిస్తేనే పాలన ఇలా ఉంటే..ఇక ఎవరూ పట్టించు కోరనుకుంటే..ఎలా ఉంటుందు ఊహించుకోలేం. స్వాతంత్ర్య సముపార్జన తరవాత మనం అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించుకున్నాం. రాజ్యంగం అమల్లోకి వచ్చి 73 వసంతాలు పూర్తి చేసుకుంటున్నాం. 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిన రాజ్యాంగాన్ని గుర్తించి..నాటినుంచి ఏటా గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాం. అయితే గణతంత్ర విలువలను మనం పాటిస్తున్నామా అన్న చర్చ ఎప్పుడూ జరగడం లేదు. నిత్యం అంబేద్కర్ పేరును తలచుకోవడం.. ఆయనకు పెద్దపెద్ద విగ్రహాలు పెట్టడం తప్ప ఆయన ప్రవచించిన ఆశయాలను అమలు చేయడంలో నేతలంతా విఫలం అవుతున్నారు. పాలకులే రాజ్యాంగాన్ని విస్మరించి ప్రవర్తిస్తున్నారు. రాజకీయ పార్టీలకు అధికారమే తప్ప ప్రజలు, ప్రజాసేవ అభివృద్ధి కనబడడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బదులు స్వార్థ రాజకీయాల ఊబిలో పడిపోయా యి. వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్నాయా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. పాలకులు తీరు వ్యవస్థలను నానాటికి దిగజారుస్తున్నాయి. అలాగే దేశంలో ప్రజాస్వామ్యం అని గొప్పులు చెప్పుకుంటూ గణతంత్రాలు జరుపుకుంటున్న వేళ మనలను మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి. రాజ్యాంగాన్ని సిద్ధం చేసుకుని అమలు చేసుకుంటున్న వేళ ధనరాజకీయాలు ఎంతవరకు సమంజసమో అన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమన్యాయం అందుతుందా అన్నది చూడాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన సాగాలి. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడమెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ 75 ఏళ్ల స్వాతంత్ర్యం తరవాత కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. ఈ 75 ఏళ్ల వైఫల్యాలపై పాలకులు ఆత్మపరిశీలన చేసుకునే సమయ మిదే. రాజకీయాలను పక్కన పెట్టి సానుకూలంగా ఆలోచన చేసి ముందుకు సాగాల్సిన సమయమిది. గణతంత్ర వేడుకల వేళ మనమంతా ప్రతిన తీసుకుని ముందుకు సాగాలి. అధికారం కోసం అడ్డమైన గడ్డి తినమనే ఆలోచనతో సాగాలి. గతంలో ఎన్నడూలేని




రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో

విధంగా ఇటీవలి కాలంలో ఎన్నికల్లో ధన ప్రవాహం విచ్చలవిడిగా కొనసాగు తోంది. ఓటుకు రూ.5వేల నుంచి పదివేల వరకు చెల్లించడం చూస్తుంటే ఈ డబ్బులు ఎక్కడి నుంచి తెస్తున్నారు..ఎలా రాబడతార్న ఆలోచన ప్రజలు చేయాలి. గణతంత్ర దినోత్సవం జరుపు కోబోతున్న తరుణంలో మనం మన ఎన్నికల విధానాన్ని సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో ధన ప్రభావం ఉన్నంత కాలం ప్రజలకు మేలు జరుగదు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే

అత్యధిక భాగం నల్ల డబ్బు రూపంలోనే ఉంటోంది. వ్యాపారులు, నల్లధనం ఉన్న వారు రాజకీయాల్లోకి వచ్చి రాజకీయాలను మరింత కలుషితం చేస్తున్నారు. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది. ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అందుకే అంబేద్కర్ మహాశయుడు ఆశించిన

రాజ్యాంగం సరిగా అమలు కావడం లేదు. ఆయన పేరును నిత్యం పఠిస్తూనే...ఆయన ఆశయాలను తుంగలో తొక్కారు. ఈ దశలో ఇలాగే ముందుకు సాగితే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడగలదు. ప్రజలు గణతంత్ర విలువలు తెలుసుకోవాలి. ఓటు విలువను తెలుసుకోవాలి. పాలకుల నైజాన్ని గుర్తించాలి. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. అప్పుడే ప్రజలకు స్వాతంత్ర్య ఫలం దక్కుతుంది. అప్పుడే భారత్ ఉజ్వలంగా వెలుగుతుంది. అంబేద్కర్ కలలు కన్న భారత రాజ్యాంగం వెలుగుతుంది. ఇకపోతే ఎన్నికలు అపహాస్యం అవుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. డబ్బుతో ఓట్లను కొనుగోలు చేయడం అన్నది చిటికెలో పని అన్న చందంగా మారింది. ప్రజలు కూడా ఓటును అమ్ముకోవడం కోసం పోటీ పడుతున్నారు. గ్రామ పంచాయితీ మొదలు అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల విన్యాసం చూస్తుంటే ప్రజాప్రతినిధులు ఎన్నికలను పక్కా వ్యాపారంగా మార్చేశారు. డబ్బులు పెట్టి ఓట్లు కొనుగోలు చేసి, ప్రజలపై సవారీ చేసేలా తయారవుతున్నారు. గెలుపు లక్ష్యంగా విచ్చలవిడిగా డబ్బు, మద్యం ఖర్చు పెడుతున్న తీరు మన ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేసేదిగా తయారయ్యింది. ప్రజలు కూడా డబ్బులు తీసుకుని ఓట్లు వేసినంత కాలం పాలకులకు లొంగి ఉండాల్సిందే అన్న నిజాన్ని గుర్తించడం లేదు. అధికారంలోకి వచ్చింది మొదలు తమ స్వలాభం కోసం తప్ప ప్రజల కోసం పనిచే యడం లేదు. ఓటు బ్యాంక్ రాజకీయాలను అనుసరిస్తూ పథకాలను ప్రవేశ పెడుతున్నారు. గణతంత్ర దేశంగా మువ్వన్నెల జెండా ఎగరేస్తున్న వేళ ప్రజలు మరింత చైతన్యం కావాల్సి ఉంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం


"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## పునః కథనం...

అనగనగా ఒక ఊళ్ళో ముంతంత బుడ్డోడున్నాడు. వాడికి కందిగింజంత పెళ్లాం. పెసర బద్దంత కూతురు ఉన్నారు. వీళ్లకు పంటలు పండించుకోవడానికి చేటంత చేను ఉన్నది. ఆ చేనులో కుటుంబమంతా కలిసి వడ్లు పండించుకొని తింటూ ఉండేవారు. అలా జీవనం కొనసాగేది.

ఒకసారి పిచ్చుకల గుంపు ఆచేను మీద పడి గింజాలన్ని తినేసి




వెళ్లాయి. ముంతంత బుడ్డోడు చేనుకెళ్లి చూసే సరికి పొలంలో వడ్ల గింజలే లేవు.పొలాన్ని అలా చూసేసరికి వాడికి కన్నీళ్ళు ఆగలేదు. అలాగే చేను పక్కన కూర్చోని ఏడుస్తున్నాడు. అంతలో ఆటువైపు ఒక మునీశ్వరుడు వెళ్తూ ఏమిటి నాయనా! అంతగా ఏడుస్తున్నావు! నీకు ఎమి కష్టమొచ్చింది! అని అడిగాడు. అప్పుడు ముంతంత బుడ్డోడు పిచ్చుకలు వచ్చి తన పంటను ఎలా నాశనం చేశాయో వివరించాడు సంవత్సరమంతా తాను తన కుటుంబము ఎలా తిండి తినాలి అని దిగులుగా ఏడుస్తూ కూర్చున్నానన్నాడు.

అప్పుడు మునీశ్వరుడు నాయనా! నీకో మంత్రం ఉపదేశిస్తాను.నువ్వు గనుక ఆ మంత్రం జపించవంటే ఆ పిచ్చుకలు చచ్చిపోతాయి.అప్పుడు నీ పంటను నీవు సంతోషంగా ఇంటకి తీసుకెళ్ళవచ్చు. అని బుడ్డోడికి ఒక మంత్రాన్ని ఉపదేశించాడు.

బుడ్డోడు ఆయన కాళ్లకు ఆనందంతో నమస్కరించాడు.

మునీశ్వరుడు వెళ్లిపోయాడు.

ఈసారి మరల చేనులో పంట వేసుకున్నాడు.పంట కోతకు రాగానే యధా ప్రకారం పిచ్చుకల దండు వచ్చింది.అవి రాగానే మునీశ్వరుడు చెప్పిన ప్రకారం ముంతంత బుడ్డోడు పిచ్చుకలనింటికీ "టిక్టాంబుర్ర" అన్నాడు.వెంటనే పిచ్చుకలన్ని చచ్చిపోయాయి.పిచ్చుకల బాధ తొలగి పోవడంతో పంటను కోసుకోని ఆనందంగా ఇంటికి తీసుకెళ్లాడు. ముంతంత బుడ్డోడు ఇలా ఎప్పుడైనా ఆపద వచ్చినప్పుడు మంత్రం పఠించి పిచ్చుకలను చంపేస్తున్నాడు.

ఒక రోజు ఊళ్లో ఒక ధనవంతుని ఇంట్లో వివాహం జరుగుచున్నది.ముంతంత బుడ్డోడు వాళ్ల భార్య,కూతురితో సహా వెళ్లాడు.కానీ అక్కడ వీళ్ళ నెవ్వరూ పట్టించుకోలేదు.పెళ్లిలో విందు భోజనాలు నోరూరిస్తున్నాయి.పెళ్ళి వాళ్ళంతా వాళ్ళ పనులతో హడావిడిగా ఉన్నారు.వీళ్ళ నెవ్వరూ కనీసం భోజనం చేయమని కూడా చెప్పలేదు.మర్యాద కోసమైన పలకరించలేదు.అవమానం తట్టుకోలేని ముంతంత బుడ్డోడు పెళ్ళికొచ్చిన జనాలందరికీ "టిక్ టాంబుర్ర" అన్నాడు. ఆ మాటతో ఎక్కడి వాళ్లక్కడ శవాలుగా పడి పోయారు. పెళ్ళికొచ్చిన జనాలంతా చచ్చిపోయారు.పెళ్ళి కూతురు,పెళ్ళికొడుకుల అమ్మానాన్నలు వీళ్ళను పట్టుకొని తన్నడానికి వచ్చారు. వెంటనే బుడ్డోడు పెళ్ళి కూతురికి,పెళ్ళికొడుక్కి వాళ్ళ అమ్మ నాన్నలకు "టిక్ టాంబుర్ర" అన్నాడు.బుడ్డోడు అలా అన్నాడో లేదో వెను వెంటనే వాళ్లంతా దామ్మని కిందపడి ప్రాణాలు వదిలారు.

అంతలో పెళ్ళి చేయడానికి కొచ్చిన పురోహితుడు ఒరేయ్ అప్రాచ్యుడా! ఇంత మందిని పొట్టన పెట్టుకున్నావు కదరా అంటూ మండపం వెనుక నుంచి ముందుకొచ్చాడు.పెళ్ళి చేసే పురోహితుడికి "టిక్ టాంబుర్ర" అన్నాడు ముంతంత బుడ్డోడు.వెంటనే అతనూ చనిపోయాడు. పెళ్ళి కోసం చేసిన వంటంతా సిద్ధంగా ఉంది. జిలెబీలు, జాంగ్రీలు, లడ్డూలు,బాదుషాలు,మైసూరుపాకులు,గారెలు,

బూరెలు,పప్పు పులుసులు,చక్రపొంగళి,దద్ధోజనాలు ఎన్నో వంకాలు నోరూరిస్తూ ఎదురుగా ఉన్నయి.ముంతంత బుడ్డోడు,వాడి కందిగింజంత భార్య, పెసర బద్దంత కూతురు కలిసి పెళ్ళి వంటకాలన్ని తినేశారు. ఆత్రంగా అంత మంది పెళ్ళి భోజనం వాళ్లు ముగ్గురే తినే సరికి వాళ్ళ పొట్టలు లావైపోయాయి.వాళ్ళు అమ్మ,అయ్యా అంటూ కదల్లేక అపసోపాలు పడసాగారు.ఇలా అనుకుంటూ లోపలి నుంచి బయటికొద్దమని చూసే సరికి ఆ తలుపులో వీళ్ళు పట్టలేదు.ఏం చేయాలో అర్థం కాలేదు.అందులో బుడ్డోడి భార్య కూతురు ఇదంతా నీ వల్లే జరిగింది.మన పొట్టలు ఎలా పెరిగిపోయాయో అని అరవసాగారు. ముంతంత బుడ్డోడు దారిన పోయే వాళ్లని పిలిచాడు.ఏదైనా చేయమని కానీ అప్పటికే ఇదంతా చూసిన వాళ్లందరూ భయపడ్డారు.దగ్గరకు పోతే ఏం మంత్రం వేసి చంపేస్తాడో ఏమో అని వీళ్ళు ఎంత పిలిచినా ఎవరూ దగ్గరకు రాకుండా భయపడి పారిపోసాగారు.

ఇది చూసి బుడ్డోడి భార్య,కూతురు అతడ్ని బాగా తిట్టారు.దీంతో బుడ్డోడికి కోపం వచ్చింది.నా కందిగింజంత భార్య,కూతురు కూడా చచ్చి పోయారు.వాడికి కడుపులో నొప్పి రావడం మొదలైంది.అది అంతకంతకూ పెరిగిపోసాగింది.ఎలాగైనా సరే బయటకు పోదామని తలుపు దగ్గరకు వచ్చి దానిలో ఇరుక్కుపోయాడు.అటు లోపలికి,ఇటు బయటకు రాలేక ఇరుక్కుపోయాడు.దారిన పొయ్యే వాళ్ళందర్నీ బతిమాలాడు.పెళ్ళి కొచ్చిన జనాలందరి దగ్గరి బంగారం ఇస్తానని ఆశపెట్టాడు.సరే అని వాళ్ళు ఏం చేయాలి అని అడిగారు.

ఈ గోడ పగలగొడితే నేను బయటకు వస్తాను అన్నాడు.అప్పుడు వాళ్ళు గడ్డపారలు తెచ్చి గోడలు,తలుపులు పగలకొట్టి ముంతంత బుడ్డోడ్నీ బయటకు తీశారు.కాని అతడు కడుపు నొప్పి భరించలేక కిందపడి దొర్లసాగాడు.పెళ్ళికి వచ్చిన వారంతా తినాల్సిన తిండి నేనొక్కడినే తింటే ఇలాగే ఉంటుంది అని బాధపడసాగారు.అంతేగాక కోపంతో ఆవేశంతో భార్యనూ కూతుర్ని పోగొట్టుకున్నానని కూడా దిగులుపడ్డాడు.వారు లేని జీవితం నాకు మాత్రం ఎందుకని నాకు నాపొట్టకు "టిక్ టాంబుర్ర" అన్నాడు. ఆ మాటతో ముంతంత బుడ్డోడి పొట్ట టాప్ మని పగిలి చచ్చిపోయాడు.

– డా.కందేపి రాణీ ప్రసాద్, సిరిసిల్ల

# వసంత పంచమి

"వసంత పంచమి"గా పిలువబడే మాఘ శుద్ధ పంచమి ప్రధానంగా రుతు సంబంధ పర్వదినం. ఈదినమే చదువుల తల్లి "సరస్వతి జయంతి"గా కొన్నిచోట్ల భావించ బడుతుంది. దీనిని "సరస్వతి పూజా దినంగా, శ్రీపంచమి, మదన పంచమి, రతి కామ దమనోత్సవ పర్వదినం"గా పంచాంగ కర్తలు పరిగణిస్తారు. వసంత పంచమి నామాన్ని బట్టే దీనిని రుతు సంబంధమైనదిగా భావించవచ్చు. మకర సంక్రాంతి తరువాత ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. ఆకాలంలోనే క్రమంగా వసంత రుతు లక్షణాలైన చెట్లు చిగుర్చడం, పూలు పూయడం కనిపిస్తుంది. మాఘ మాసమే వసంత రుతువుకు ఆరంభమనే వాదనకూడా ఉంది. వసంతోత్సవారంభానికి వసంత పంచమినే కొందరు పంచాంగ కర్తలు ఉదహరిస్తారు. రాగల వసంత రుతువుకు శిశిరంలోనే స్వాగతించే పండుగ ఇది. ఈనాటి



కృత్యాలలో నూతన వస్త్రధారణం, తైల స్నానాలు ప్రధానాలని చెప్పబడింది. నూతన వస్త్ర ధారులై, బుక్కా, వసంతం చల్లుకునే పండుగ అయి నందునే వసంత పంచమి అని నామాంకితమైంది. "నవాన్న భక్షణ దినం"గా, సంక్రాంతికి వచ్చే ధాన్యాన్ని ఈ రోజు అన్నం వండి కులదేవతలకు నివేదించి తినే ప్రాచీన ఆచారమూ కొన్ని ప్రాంతాలలో ఉన్నది. ప్రాచీన కాలంలో "రోమనులు" కూడా "వసంత రుతు పండుగ"ను ఇదే రోజు, ఇదే మాదిరిగా చేస్తుండే వారని పేర్కొనబడింది. బ్రహ్మ వైవర్త పురాణంలో.. ప్రకృతి ఖండంలో నాలుగో అధ్యాయంలో అన్ని శక్తులలో ప్రధానమైన శక్తిగల సరస్వ తిని వసంత పంచమినాడు పూజించాలని చెప్పబడింది. కనుక వసంత పంచమి "విద్యారంభ దినం".

జ్ఞానప్రాప్తి కోసం సరస్వతిని ఆరాధించమని బ్రహ్మవైవర్త పురాణం చెప్తోంది.

విద్యకు అధిదేవతయైన సరస్వతిని మాఘ మాసమందు తాటియాకులు, గంటము, గ్రంథము లాది విద్యా సాధనములను దేవి ఎదుట ఉంచి, గంధ పుష్పాదులతో గ్రంథ రచన ప్రారంభ సమయంలో పూజించే ఆచారం ఉండినట్లు సురవరం ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. "యాకుందేందు తుషార హార ధవళా యా శుభ్ర వస్త్రాన్వితా

యా వీణావరదండ మండిత కరా యా శ్వేత పద్మాసనా, యా బ్రహ్మాచ్యుత శంకర ప్రభృతిభి దేవై సదా పూజితా, సామాంపాతు సరస్వతీ, భగవతీనిశ్శేష జడ్యా పహః" శ్లోక పఠనంతో పిల్లల చదువు ప్రారంభం అవుతుంది.

సరస్వతీదేవి అహింసాదేవి. ఆయుధాలు ఏమీ ధరించని దేవత. తెల్లటి పద్మం మీద సరస్వతి నిల బడి ఉన్నట్లు, ఒక కాలు నిలువుగాను, మరొక కాలు దానిమీద అడ్డంగాను ఉంచుకుని, ఒక చేత వీణ మరొక చేత పుస్తకము ధరించి ఉన్నట్లు పద్మ పురాణ లిఖితం. తెల్లటి బట్టలు ధరించి, తెల్లటి పూలు, తెల్ల పూసల కంఠహారం, దానిపై తెల్లగంధం పూత తెల్లని వీణాపాణితో కూడిన ప్రశాంత, శాంతి దేవత సరస్వతి. పూజా సందర్భంలో చదువుకు, వ్రాతకు సంగీతానికి సంబంధించిన పరికరాలను ఆమె ముందుంచడం అనవాయితీ. సర్వవిద్యలకూ ఆధారమైన వాగ్దేవి చెంత పుస్తకాలు, కలాలు ఈ రోజున ఆరాధిస్తారు. "మాఘ శుక్ల పంచమ్యాం విద్యారంభే దినేపి చ పూర్వేహ్ని సమయం కృత్యా తత్రాహ్న సంయుతః రుచిః...'వసంత పంచమి రోజున ప్రాతఃకాలంలో సరస్వతీదేవిని పూజించి విద్యారంభం చేయాలని చెప్పబడింది. మేధ, ఆలోచన, ప్రతిభ, ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే శారదాదేవి. సరస్వతి ఆరాధన వల్ల వాక్శుద్ధి కలుగుతుంది. చదువుల తల్లి కృపతో సద్బుద్ధినీ పొందుతారు. పసుపు పచ్చని బట్టలు ధరించి, సరస్వతికి రోజంతా పూజలు నిర్వహిస్తూ, కీర్తనలు పాడడం సనాతన సాంప్రదాయం.

ఈనాడే రతీదేవి కామదేవత పూజ చేసినట్లు, రుతురాజు వసంతునికి కామ దేవుడు మంచి మిత్రుడైనట్లు, కనుక ఈనాడు "రతీ మన్మధ, వసంతుల పూజలు" చేయాలని పురాణ కథనం. రతీ మన్మథులను పూజించి మహోత్సవ మొనరించవలెనని, దానములు చేయవలెనని, దీని వలన మాధవుడు (వసంతుడు) సంతోషించునని నిర్ణయామృతకారుడు పేర్కొన్నాడు. రుగ్వేదంలో ప్రధానంగా గ్రీష్మ, శారద వసంత కాలాలు మూడే పేర్కొనబడినాయి. వసంత పంచమి నాటికే మామిడి తదితర చెట్లు బాగా చిగురించి, పుష్పిస్తాయి. పనస మొదలైనవి పైరు గాలికి పిందెలుగా మారుతాయి. శీతాకాలపు పడిశాలు దగ్గులాంటి రుగ్మతలు క్రమంగా తగ్గుతాయి.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# మన జాతీయగీతం జనగణమన

## రవీంద్రుడి కలంనుంచి జాలువారిన గీతిక

## తొలుత స్వరపరచింది బ్రిటిష్ మహిళ

**న్యూఢిల్లీ,జనవరి24:** జనగణమన అధినాయక జయహే .. ' అంటూ ఏ మూల నుండి సుమధురమైన ఆ శబ్ద తరంగాలు వినపడినా రోమాంచితం కాని భారతీయుడెవరూ ఉండరంటే అతిశయోక్తి కాదు .విద్యార్థి దశలో ఓ భాగంగా నిలిచిపోయిన ఆ గీతానికి నిత్య నీరాజనాలర్పించేలా చేసిన రవీంద్రనాథ్ ఠాగూర్ ను స్మరించుకోవడం మనందరి కనీస బాధ్యత.ఆయన రచించిన ' గీతాంజలి ' గ్రంథానికి నోబెల్ బహుమతి వచ్చిన విషయం మనందరికి తెలిసిందే . ఆ గ్రంథంలోని సుప్రసిద్ధ గీతమే ' జనగణమన ' అనే జాతీయ గీతంగా స్థిరపడింది. 1896 లో రాజ్యాంగ నిర్మాణ సభలో దీనిని ఆయన ఆలపించారు. స్వాతంత్ర్యానంతరం 1950 జనవరి 24 న ఈ గీతాన్ని అధికారికంగా జాతీయ గీతంగా ఆమోదించారు . ఇందులో ఆసక్తికరమైన విషయమేమంటే సుమధురంగా వినిపించే ఈ గీతానికి తొలుత ఆంగ్లేయ మహిళ మార్గరేట్ కజిన్స్ స్వరకల్పన చేసిందని స్వయంగా ఆమె స్వీయ చరిత్రలో చెప్పుకుంది . మన జాతీయ గీతంలో మొత్తం ఐదు చరణాలుంటాయి . అయితే మొదటి ఎనిమిది ఫంక్తులను మాత్రమే జాతీయ గీతంగా భారత ప్రభుత్వం గుర్తించింది . దీనిని లయబద్ధంగా పాడేందుకు 52 సెకండ్లు పడుతుంది . అంతకంటే ఎక్కువ తక్కువలున్నాయంటే మనం శృతి తప్పుతున్నామన్నమాటే .ఆశ్చర్యకరమైన విషయమేమంటే ఆ గీతాన్ని రవీంద్రుడు అవిభక్త భారతదేశంగా ఉన్నప్పుడు రచించారు. కాబట్టి అప్పటి దేశం లోని



రాష్ట్రాలను కలుపుతూ గీతం సాగిపోతుంది . ఉదాహరణకు గీతంలోని ' సింధు ' ప్రాంతం ప్రస్తుతం పాకిస్తాన్ లో ఉంది . ఇక మరాఠ అంటే మహారాష్ట్ర , ద్రావిడ అంటే తెలుగు , తమిళ , కర్ణాటక , కేరళ ప్రాంతాలని , ఉత్కళ అంటే ఒడిశా , వంగ అంటే బెంగాల్ అని అర్థం . వాస్తవానికి వీటిన్నింటిని పాఠశాలల్లో జాతీయ గీతం శ్రద్ధగా పాడుతున్నప్పుడే ఉపాధ్యాయులు చెప్పాల్సి ఉంటుంది. కానీ ఆ కోణంలో మన విద్యావ్యవస్థ సాగిన దాఖలాలు మనకు మచ్చుకైన కనపడవు . ఒక మహనీయుని కలం నుండి జాలువారిన జాతీయ గీతం వెనుక ఉన్న శ్రమ ఇప్పటి తరం వారికి చాలా వరకు తెలియదంటే పెద్దగా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు.

# చిన్నతరహా పరిశ్రమలను ఆదుకుంటేనే మేలు

అమెరికాలో ఉద్యోగాల కోత ఆందోళన కలిగిస్తున్న వేళ ..నిరుద్యోగులకు భరోసా కల్పించేలా భారత ప్రభుత్వం పథకాలు అమలుచేయాలి. పట్టాలు చేతబట్టుకుని వెళ్లిన వారు మళ్లీ బ్యాగు సర్దుకుని వచ్చే దుస్థితి వచ్చింది. అలాంటి వారు స్వదేశానికి వస్తే వారికి అండగా నిర్ణయాలు తీసుకోవాలి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా వెనక్కి వచ్చిన వైద్య విద్యార్థులవిషయంలో అన్యాయం జరిగింది. ఇప్పుడు వీరికి అలాంటి అన్యాయం జరగరాదు. దేశం అండగా నిలిచిందన్న సంకేతాలు ఇవ్వాలి. వారి కష్టాలను మననం చేసుకుని స్వయం ఉపాధి పెంచగలిగితే అంతకు మించిన ఆనందం ఉండదు. యువతకు ఉపాధి కల్పించే రాంగాలకు ఇతోధికంగా అంటే..వడ్డీ రహిత రుణాలు ఇవ్వగలగాలి. జెండా ఎగుర వేయడమే గాకుండా ప్రజల కోసం పరితపించేలా పాలన సాగిస్తామని ప్రతిన చేయాల్సిన సమయ మిది. దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా విదేశీ పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం ఉపాధి వైపు మళ్లేలా సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని ఈ గణతంత్రం రోజు ప్రతిన తీసుకోవాలి. మేకిన్ ఇండియాను బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లి అందుకు అనుగుణంగా కార్యాచరణ చేయాలి. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. జివెస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారినుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించుకోవాల్సిన కేంద్రం ప్రభుత్వం మొడిగా వ్యవహరిస్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకుల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవ



డానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది.

## వనపర్తిలో ప్రత్యేక పశువైద్య శిబిరాల ఏర్పాటు

### ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు మంత్రి నిరంజన్ రెడ్డి అభినందన

**వనపర్తి,జనవరి25(ప్రజామంటలు):** విద్యార్థులు ఎంత గొప్ప చదువులు చదివినా అవి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. జాతీయ సేవాపథకం కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో ప్రత్యేక పశువైద్య శిబిరాలను మంత్రి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు సృష్టిలో మేధోసంపతి గల జీవి అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయం తరువాత పశుపోషణకు ప్రాముఖ్యత ఇస్తుందని వెల్లడించారు. మానవ సమాజం జీవరాశుల చుట్టూ అనుసంధానమై ఉందని మానవులకు అవసరమైన జీవులను పెంచాలని సూచించారు. మానవుల ఆహార మార్పులలో పశువులు చాలా అవసరమని అన్నారు. పశుపోషణ ఉత్పత్తి పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్‌లో పశువైద్య ఆవశ్యకత ఎక్కువగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ రవీందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిజెపి నేతలకు కంటిచూపు మందగించింది: దానం

**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి బీజేపీ నేతల కంటికి కనిపించడం లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. నాయకులకు కంటిచూపు మందగించిందని ఎమ్మెల్యే దానం విమర్శించారు. ఫిలింనగర్ లోని గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక స్తోమత లేని వృద్ధులకు ఈ కంటి వెలుగు ఎంతో తోడ్పుతుందని అన్నారు. కంటి వెలుగు పథకాన్ని పంజాబ్, ఢిల్లీ సీఎంలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నా..అది బీజేపీ నాయకులకు కంటికి కనిపించకపోవడం శోచనీయమని అన్నారు. బీజేపీ వారి కోసం ప్రత్యేక కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేశామని.. కంటి పరీక్ష చేసి కళ్లద్దాలు, అవసరమైతే సర్జరీలు కూడా ఉచితంగా చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారని దానం నాగేందర్ అన్నారు.

## హిమాచల్‌లో మంచు దుప్పటి

### మంచులో కూరుకుపోయిన రోహతంగ్‌పాస్

**సిమ్లా, జనవరి25(ప్రజామంటలు):** శీతాకాలం చివరలో చలి తీవ్రత మరింత పెరిగింది. దేశమంతటా జనం చలికి గజగజ వణుకుతున్నారు. ఉత్తరాది



రాష్ట్రాల్లో అయితే పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నది. జమ్ముకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో నిత్యం విపరీతంగా మంచు కురుస్తున్నది. కొన్ని ప్రాంతాల్లో అయితే మంచు తీవ్రంగా పడుతున్నది. మంచు తీవ్రతకు జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాంతో జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. హిమాచల్‌ప్రదేశ్ కులూ జిల్లాలోని రోహ్‌తంగ్ పాస్ ఏరియా మొత్తం మంచుతో కూరుకుపోయింది. ఉదయం అక్కడ విపరీతంగా మంచు కురవడంతో రోహ్‌తంగ్ పాస్ పూర్తిగా మంచులో కూరుపోయింది. తెల్లటి మంచుగడ్డల కింద కనిపించకుండా మునిగిపోయింది. ఆ రహదారి వెంట పార్కుచేసిన వాహనాలు కూడా మంచులో మునిగిపోయాయి. దీంతో పర్యాటకలును అనుమతించడం లేదు.

## ఇక రెండుపంటలకు నీరు

### - బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్

**నిజామాబాద్,జనవరి25(ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కరెంట్ ఉండదని, నక్సలిజం ప్రబలు తుందని చెప్పినవారంతా ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోతున్నారని బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. గోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా మల్లన్నసాగర్, రంగనాయక్ సాగర్ పూర్తి కావడంతో మల్లన్నసాగర్‌తో గోదావరి జలాలు నిజాంసాగర్ ఆయకట్టుకు కూడా అంది సస్యశ్యామలం కానుందని అన్నారు. మల్లన్నసాగర్ పూర్తయిన తర్వాత నిజాంసాగర్ ఆయకట్టులో రెండు పంటలకు పుష్కలంగా నీరు



అందుతుందని ఆయన పేర్కొన్నా రు. టీఆర్ఎస్ పాలనలో రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయని అన్నారు. జిల్లాకు గతంలో రైతులు గోదాంలు లేక అనేక ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. గోదాంలతో రైతుల పంటకు భద్రత ఏర్పడిందని, గిట్టుబాటు ధరలు వచ్చేవరకు పంటలను నిల్వ చేసుకోవచ్చని అన్నారు.

## గణతంత్ర రోజు ప్లాస్టిక్ జెండాలు నిషేధం

**నిజామాబాద్,జనవరి25(ప్రజామంటలు):** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని కాగితంతో తయారు చేసిన జెండాలను మాత్రమే వినియోగించాలని నిజామాబాద్ పోలీసులు తెలిపారు. ఉత్సవాల తరువాత కాగితపు జెండాలను నేల పై వదిలివేయడం,పారవేయడం చేయరాదని అన్నారు. నిజామాబాద్‌లో జనవరి 26 వేడుకల సందర్భంగా ఎవరు కూడా జాతీయ పతాకానికి సంబంధించిన జెండాలను ప్లాస్టిక్‌తో తయారు చేయడాన్ని నిషేధించారని ఆయన వెల్లడించారు. కాగితంతో తయారు చేసినవి మాత్రమే వాడాలని అన్నారు.ప్లాస్టిక్ జెండాలను వాడినా, లేదా వ్యాపారస్తులు ఎవరైనా విక్రయించినా వారిపై చర్య తీసుకుంటామని తెలిపారు. ప్లాస్టిక్ జెండాలను వినియోగిస్తే కేసులు నమోదు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు ముగిసిన అనంతరం జాతీయ జెండాలను జాగ్రత్తగా, మర్యాద పూర్వకంగా తొలగించి గౌరవ ప్రదమైన ప్రదేశంలో భద్రపరచాలని తెలియజేశారు.





# 154 మంది సైబరాబాద్ పోలీసులకు సేవాపతకాలు

### అభినందించిన పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర

**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** ఉత్తమ ప్రతిభ కనబర్చిన 154 మంది సైబరాబాద్ పోలీసు అధికారులకు సేవా పతకాలను అందజేసారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సేవా పతకాలను ప్రకటించింది. దీనికి గాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించే గ్యాలంటరీ అవార్డుల మాదిరిగా అత్యుత్తమ సేవలందించే పోలీస్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం గత కొన్నేళ్లుగా ఈ అవార్డులను అందిస్తూ వస్తుంది. అయితే 2015-2022 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ అవార్డులలో సైబరాబాద్ కమిషనరేట్ నుంచి 74 మందికి సేవా పతకాలు, 34 మందికి అతి ఉత్కృష్ట పతకాలు, 46 మందికి ఉత్కృష్ట పతకాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఉత్తమ సేవా పతకం, అతి ఉత్కృష్ట పతకం, ఉత్కృష్ట పతకలకు గాను ఎంపికైన పోలీస్ అధికారులను అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సిపి స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను సైబరాబాద్ పోలీసులు మెడల్స్ అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కుటుంబ సభ్యులను, పండుగలను పబ్బాలను వదులుకొని రాత్రి పగలు కష్టపడి పనిచేసి మెడల్స్ సాధించినందుకు గాను తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ పోలీసు తరుపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ్ నాయక్, ట్రాఫిక్ డిసిపి టి. శ్రీనివాస్ రావు, సిఏఆర్ఏడిసిపి రియాజ్, ఏసిపిలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు

### ఫైర్ సేఫ్టీ పాటించని భవనాల గుర్తింపునకు కమిటీ

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడి

### బిల్డింగ్ కూల్చివేత పనులను దక్కించుకున్న మల్లు ఏజెన్సీ

**హైదరాబాద్,జనవరి25 (ప్రజామంటలు):** భవిష్యత్‌లో అగ్ని ప్రమాదాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్‌తో కలిసి మాట్లాడారు. నగరంలో అగ్ని ప్రమాదాల పై మంత్రి కేటీఆర్ నేతృత్వం లో ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించామని వివరించారు. అక్రమ కట్టడాలు , ఫైర్ సేఫ్టీ పాటించని భవనాలను గుర్తించేందుకు ఓ ప్రత్యేక కమిటీ ని నియమించామని అన్నారు. ఈ కమిటీ ప్రభుత్వ భవనాలను కూడా పరిశీలిస్తుందని వెల్లడించారు. త్వరలోనే స్పెషల్ డ్రైవ్ ప్రారంభిస్తుందన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన నల్ల గుట్ట భవనాన్ని కూల్చేందుకు టెండర్ పిలిచామని తలసాని తెలిపారు. రూ. 41 లక్షలకు టెండర్ ఖరారైందని , టెండర్‌ను దక్కించుకున్న సంస్థ రేపటి నుంచి కూల్చి వేత పనులను ప్రారంభిస్తుందని తెలిపారు. చిన్న పరిణామం లో ఉండే అగ్ని మాపక యంత్రాలను భవిష్యత్ లో వినియోగించేందుకు ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. భవనాల్లో సామర్థ్యానికి మించి వస్తువుల నిల్వ వల్ల అగ్ని ప్రమాదాల ఉధృతి పెరుగుతోందన్నారు. నల్ల గుట్ట అగ్ని ప్రమాదంలో మృతులకు రూ.5లక్షలు పరిహారం అందిస్తున్నామన్నారు. రిపబ్లిక్ వేడుకలు నిబంధనల మేరకు జరుగుతాయని మంత్రి తెలిపారు. ఇందులో రాజకీయం ఏమి లేదని అన్నారు. సీఎ కేసీఆర్ పుట్టిన రోజు నాడు సచివాలయం ప్రారంభిస్తే తప్పేమిటన్నారు. మోడీ పుట్టిన రోజు నాడు కేంద్ర ప్రభుత్వం ఏదైనా కడితే దాన్ని ప్రారంభించుకోవచ్చ'ని బండి సంజయ్ మోదీకి సలహా ఇవ్వచ్చని అన్నారు. ప్రతి దాన్ని వివాదం



చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ఇదిలావుంటే సికింద్రాబాద్ లో అగ్ని ప్రమాదం జరిగిన డెక్కన్ మాల్ బిల్డింగ్ కూల్చివేతకు జీహెచ్ఎంసీ టెండర్ ఖరారు చేసింది. ఎస్కే మల్లు ఏజెన్సీ టెండర్ దక్కించుకుంది. భవనం కూల్చివేత కోసం జీహెచ్ఎంసీ రూ.33.86 లక్షలకు టెండర్ పిలిచింది. దాదాపు 8 ఏజెన్సీలు టెండర్లు దాఖలు చేయగా.. ఎస్కే మల్లు ఏజెన్సీ 38.14శాతం తక్కువ మొత్తాన్ని కోట్ చేసి టెండర్ దక్కించుకుంది. రూ. 22 లక్షలకే ఎస్కే మల్లు ఏజెన్సీ డెక్కన్ మాల్ బిల్డింగ్ ను కూల్చి వేయనుంది. పోలీస్, రెవెన్యూ అధికారుల క్లియరెన్స్ అందిన వెంటనే గురువారం నుంచి కూల్చివేత పనులు ప్రారంభిం చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## కలసి ఉంటేనే సమస్యలు పరిష్కారం

### కంఠమహేశ్వర స్వామిజాతరలో పాల్గొన్న ఎర్రబెల్లి

**జనగామ,జనవరి25(ప్రజామంటలు):** ప్రజలు కలిసి మెలసి ఉంటే సమస్యలు పరిష్కారమవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



అన్నారు. జనగామ జిల్లా తొర్రూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన శ్రీ కంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం, జాతర వేడుకల్లో మంత్రి పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కంఠ మహేశ్వర స్వామి కృపతో గౌడ సంఘం సభ్యుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తానని పేర్కొన్నారు. దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షలు ఇచ్చానని గుర్తు చేశారు. మున్సిపాలిటీ నుంచి రోడ్డు, బ్రిడ్జి, ఆలయ అభివృద్ధిని పూర్తి స్థాయిలో చేయిస్తానని వెల్లడించారు. ఇటీవల ముఖ్యమంత్రి జిల్లాకు పర్యటించిన సందర్భంగా మున్సిపాలిటీకు రూ. 25 కోట్లు ప్రకటించారని తెలిపారు. స్థలం ఉంటే కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని పేర్కొన్నారు. పర్వతగిరిలో కాకతీయుల కాలం నాటి శివాలయాన్ని పునః ప్రతిష్ట చేస్తున్నామని ఈ కార్యక్రమానికి గ్రామస్థులంతా తరలి రావాలని కోరారు. పాపాలు చేసినోళ్లు సుఖాలు అనుభవించడం తాత్కాలికమేనని వివరించారు. ప్రజలకు చేసే మంచి పని శాశ్వతంగా నిలుస్తుందని ,అదే మీ పిల్లలకు, కుటుంబానికి ఉపయోగపడుతుందని హితవు పలికారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు హాజరయ్యారు.

## పెద్దపల్లి జిల్లాలో చిరుత సంచారం

### ఆందోళనలో అధికారుల స్థానికుల సమాచారం

**పెద్దపల్లి,జనవరి25(ప్రజామంటలు):** పెద్దపల్లి జిల్లాలో చిరుత సంచారంలో జనం భయాం దోళనకు గురవుతున్నారు. పాలకుర్తి



మండలం రానాపూర్ సమ్మక్క గద్దెల వద్ద చిరుత సంచరించగా.. బుధవారం పాద ముద్రలను గుర్తించిన స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పాదముద్రలు చిరుతవిగా గుర్తించారు. ప్రస్తుతం చిరుత పులి భామల నాయక్ గ్రామ పంచాయతీకి ఆనికొని ఉన్న అడవి ప్రాంతం, రాణాపూర్ ఎన్టీపీసీ డ్యామ్ మధ్యలో ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో అటువైపుగా గ్రామస్తులు, పశువుల కాపరులు వెళ్లొద్దని అధికారులు సూచించారు. చిరుత పులి సంచారంతో రానాపూర్‌తోపాటు పరిసర ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

## రోడ్డుప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

**జగిత్యాల,జనవరి25(ప్రజామంటలు):** జిల్లాలోని వెల్గటూర్ మండలం కిషన్‌రావు పేట స్టేజి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. జగిత్యాల జిల్లా కొండగట్టుకు వచ్చిన పవన్ కళ్యాణ్‌ను చూసేందుకు వచ్చిన అభిమానులు తిరిగి వెళ్తుండగా వెల్గటూర్ మండలంలోని కిషన్‌రావు పేట స్టేజి వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో ముక్కటావు పేరు గ్రామానికి చెందిన రాజ్ కుమార్ మరణించగా కరీంనగర్ సివిల్ ఆస్పత్రిలో వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా ఈ ఘటనలో గాయపడ్డ కిషన్ రావు పేట గ్రామానికి చెందిన బొలిశెట్టి శ్రీనివాస్, కుమ్మరి పెల్లి గ్రామానికి చెందిన జక్కుల అంజి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని మంత్రి పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు, మంత్రి వెంట మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూడ రాంరెడ్డి ఉన్నారు.

## కాంగ్రెస్‌లో బిబిసి డాక్యుమెంటరీ చిచ్చు


### ఆంటోనీ తనయుడు అనిల్ అంటోనీ రాజీనామా

**న్యూఢిల్లీ,జనవరి25(ప్రజామంటలు):** కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్రమాజీమంత్రి ఎ.కె. ఆంటోనీ కుమారుడు అనిల్ అంటోనీ బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. ప్రధాని మోడీపై బిబిసి డాక్యుమెంటరీని వ్యతిరేకిస్తూ అనిల్ ఆంటోనీ పోస్ట్ చేశారు. అయితే ట్వీట్‌ను వెనక్కి తీసుకోవాలంటూ కాంగ్రెస్ ఒత్తిడి తీసుకువచ్చింది. దీంతో అసహనానికి గురైన అనిల్ తాను రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్‌లో తాను నిర్వహిస్తోన్న అన్ని బాధ్యతల నుంచి వైదొలుగుతున్నాను. వాక్ స్వాతంత్ర్యం కోసం పోరాడుతున్న వారి నుండే తాను చేసిన ట్వీట్‌ను వెనక్కి తీసుకోవాలనే ఒత్తిడి వచ్చిందని, అందుకు తాను నిరాకరించానని పేర్కొంటూ తన రాజీనామా లేఖను పోస్టు చేశారు. బిబిసి అభిప్రాయాలు వెల్లడించడమంటే మన సార్వభౌమత్వాన్ని అణగదొక్కడమేనని అనిల్ ఆంటోనీ పేర్కొన్నారు. బిబిసి డాక్యుమెంటరీకి సంబంధించిన లింకులన్నింటిని బ్లాక్ చేయాలని కేంద్రం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇదే సెన్సార్‌షిప్ అంటూ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. వాస్తవాలు ఎప్పటికైనా బయటికి వస్తాయంటూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రధానిమోడీకి మద్దతుగా అనిల్ ఆంటోనీ ట్వీట్ చేయడాన్ని పార్టీ వ్యతిరేకిస్తూ.. వెంటనే ట్వీట్‌ను తొలగించాలని ఆదేశించింది.

## అవినీతి డబ్బుతో తెలంగాణలో రాజకీయాలు

### పవన్ కళ్యాణ్, షర్మిలపై మాజీ ఐఎఎస్ మురళి విమర్శలు

**హైదరాబాద్,జనవరి25(ప్రజామంటలు):** జనసేన అధినేత పవన్ కల్యాణ్, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు తెలంగాణలో ఏం పనని సోషల్ డెమొక్రాటిక్



ఫోరం నేత, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ ఆకునూరి మురళీ విమర్శలు గుప్పించారు. వారు ఇక్కడ రాజకీయాలు చేయడాన్ని తప్పు పట్టారు. సొంత రాష్ట్రాన్ని వదలి పొరుగు రాష్ట్రంలో ఎందుకు రాజకీయాలు చేస్తున్నారని ప్రశ్నిస్తూ ట్వీట్ చేశారు. ఇతర రాష్ట్రాల వాళ్లకు తెలంగాణలో ఏం పనని అన్నారు. అలాగే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆంధ్రప్రదేశ్ లో ఏం పని..? అని ప్రశ్నించారు. కడప జిల్లాకు చెందిన షర్మిల, భీమవరంకు చెందిన పవన్ కళ్యాణ్‌కు ఇక్కడేం పని అన్న ఆకునూరి వారికి బాగా డబ్బుందని రాజకీయ వ్యాపారం చేస్తున్నారంటూ ఆరోపించారు. వాళ్లకు ఇంత డబ్బు ఎక్కడ నుండి వచ్చింది..? ఏం వ్యాపారాలు చేశారంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నించారు. అదంతా అవినీతి డబ్బే కదా అని అభిప్రాయపడ్డారు.

## మెదక్ జిల్లాలో దారుణ ఘటన

### గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు సజీవదహనం

**మెదక్,జనవరి25(ప్రజామంటలు):** మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకున్నది. చేగుంట మండలం చిన్న శివనూరు గ్రామంలో అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలి ఇద్దరు సజీవ దహనం అయ్యారు. గ్రామానికి చెందిన, పిట్టల అంజమ్మ (59)తన ఇద్దరు కుమారులతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటుంది. నిన్న మనవరాలు మధు (6)తో కలిసి పెన్షన్, రేషన్ బియ్యం కోసం గ్రామానికి వచ్చింది. అర్ధరాత్రి గ్యాస్ సిలిండర్ పేలి భారీ శబ్దం రావడంలో భయాందోళనకు గురుయ్యారు. వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. పోలీసులు గ్రామస్తులు, రిరజన్ సహాయంతో మంటలు ఆర్పివేసినా ఫలితం లేకుండా పోయింది. మంటల్లో అంజమ్మతో పాటు తన ఆరు సంవత్సరాల మనవరాలు మధు సజీవ దహనం అయ్యారు. చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# కంటి వెలుగు కార్యక్రమానికి విస్తృత ప్రచారం

**హుస్నాబాద్ 25 జనవరి (ప్రజామంటలు):** హుస్నాబాద్ మున్సిపల్ రెండో వార్డులో కంటి వెలుగు కార్యక్రమం లో భాగంగా రెండో వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవి



రవీందర్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి కంటి చూపు బాగుండాలని మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందరూ తప్పకుండా ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కనులను చూపించుకొని ప్రభుత్వం ఇచ్చే కంటి అద్దాలను మందులను తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కవిత అంగన్వాడి టీచర్ జాల సరిత ఉప్పుల రాజేశ్వరి, ఆశా కార్యకర్త జాల వాని సుజాత మరియు రెండవ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ధర్మపురి నియోజకవర్గం కన్వీనర్‌గా నర్సాపురం రవీందర్

**గొల్లపల్లి జనవరి 25 (ప్రజామంటలు):** యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ ధర్మపురి నియోజకవర్గ కన్వీనర్ గా గొల్లపల్లి మండలానికి చెందిన నర్సాపురం రవీందర్ ను యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్, రాష్ట్ర కో కన్వీనర్ జగిత్యాల జిల్లా ఇంచార్జి కాయిత శంకర్ లు నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలో జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేస్తూ, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ధర్మపురి నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు మంత్రి కొప్పుల ఈశ్వర్ వెంటనే ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా నూతనంగా నియమకమైన నరసాపురం రవీందర్ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా ఇస్తానని తెలిపారు. రవీందర్ నియామకం పట్ల పలువురు జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.



# ఓటర్ల దినోత్సవంలో 'సారధుల' ఆట, పాట

**జనగామ జనవరి 25 (ప్రజామంటలు):** జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొని, తమ ఆట, పాటలతో వయోజనులకు అవగాహన కల్పించారు. జనగామ చౌరస్తా నుంచి ర్యాలీ



అన్నంతరం స్థానిక ఎం.ఎన్.ఆర్. గార్డెన్‌లో జరిగిన సమావేశంలో వయోజనులకు ఓటు హక్కు ప్రధాన్యత వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్, ఆర్డీవో మదు మోహన్, డిఆర్డివో రాంరెడ్డి, సాధిక్ అలీలతోపాటు కళాకారుల టీం లీడర్ గట్టగల్ల సంజీవ, బానోతు గణేష్, జనగామ శంకర్, కారుపోతులు సోమయ్య, కేమిడి కనకరాజు, పిన్నింటి రత్నం, ముక్కెర సంపత్ కుమార్, తిప్పర్తి శ్రీనివాసులు, చిరంజీవి, గెంటె హరిప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు ఆర్థిక సహాయం

**జనగామ జనవరి 25 (ప్రజామంటలు):** జనగామ జిల్లా తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గతనెల 29న జిల్లా పరిధిలో తాటి ప్రమాదాలకు గురై కార్పొరేషన్ నుండి 12 మందికి అందాల్సిన తక్షణ సహాయంలో జాప్యం



జరుగుతుండగా బాధితుల పక్షాన టాడీ కార్పొరేషన్ చైర్మన్, బీసీ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంకు వినతి పత్రం ఇవ్వగా వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న గీత కార్మికులకు ఇవ్వాల్సిన చెక్కులను విడుదల చేశారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కలెక్టరేట్ లోని బీసీ వెల్పేర్ కార్యాలయంలో నెల్లుట్ల గ్రామానికి చెందిన కొయ్యడ నర్సయ్య, గణగాని సత్యనారాయణ కు చేరి 15000 వేల చెక్కును బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి డి రవీందర్ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి జనగామ జిల్లా కార్యదర్శి బల్నే వెంకట మల్లయ్య అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి మాట్లాడుతూ.... జనగామ జిల్లాలో పెండింగ్ లో ఉన్న టాడి కార్పొరేషన్ ద్వారా అందించే తక్షణ సహాయాన్ని వెంటనే స్పందించి మంజూరు చెక్కులు విడుదల చేసిన రాష్ట్ర జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# వసంత పంచమికి ముస్తాబైన ధర్మపురి

రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

**ధర్మపురి జనవరి 25 (ప్రజామంటలు):** వైవిధ్య భరిత దేవాలయాల సముదాయంతో, నిత్య భక్తజనం సందోహంతో అలరారుతూ, వరదాయిగా, భక్తిముక్తి ప్రాదాయినిగా వినుతికెక్కిన ధర్మపురి క్షేత్రంలో మాఘ శుద్ధ పంచమి "వసంతి పంచమి" సందర్భంగా ప్రాచీన వారసత్వ ఆచరణ నేపథ్యంలో, క్షేత్రస్థ పౌరాణిక, చారి త్రిక ప్రాధాన్యతను సంతరించుకున్న ఇసుకస్థంభ మంటపంలో 26వ తేదీ గురు వారం జరుపనున్న ఈప్రత్యేక ఉత్సవానికై దేవస్థానం ఏ సీఈ ఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ ఛైర్మన్ సభ్యులు అర్చకులు, సిబ్బంది విస్తృత ఏర్పాట్లు గావించారు. ఈ మంటపము దేవాలయాల ప్రాంగణములోని ప్రవేశ భాగమున ఉండుటచే, చారిత్రిక ప్రాధాన్యతోబాటు ప్రధానాలయాల ఉత్సవ విధులలో ప్రధాన స్థలంగా ఉన్నది. శతాబ్దాలుగా ఏటా ఉట్ల పండుగను, వసంత పంచమి ఆదిగా వేడుకలను ఈప్రదేశంలోనే నిర్వహించడం అనవాయితీగా వస్తున్నది. దేవస్థానంనుండి బయలుదేరిన స్వాముల ఉత్సవ మూర్తుల ఊరే గింపు సేవలు బ్రహ్మపుష్కరిణిని దాటి ఈ మంటపానికి రావడం క్షేత్ర సనాతన ఆచారం. మంటపంలో స్వాముల ఉత్సవ మూర్తులను వేంచేపుచేసి, విశ్రమింపజేసి, స్వాములకెదురుగా వేద సదస్సు నిర్వహించడం క్షేత్ర సాంప్రదాయం. క్షేత్రంలోని ఇతర నరసింహాలయాలు పునర్నిర్మాణాలు జరుగుటకు ముందు, సత్యవతీ దేవాలయస్థ నరసింహ స్వామికే కైంకర్యాదులను జరుపుటచే ఈమంటప ప్రాముఖ్యత ఇనుమడించింది. ఇటీవలే మాజీ దేవాదాయ మంత్రి, బుగ్గారం చివరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు తదితర భక్తుల విరాళాలతో, మంటప పునరుద్ధరణ పనులను పూర్తి చేశారు. తద్వారా మంటప స్థంభాలకు గల సున్నాన్ని తొలగించి, అడుగున రాయిపరిచారు. ప్రస్తుతం మంటప పునరుద్ధరణ, కాల భైరవ ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. ఇంతటి విశిష్ఠత కలిగిన ఇసుకస్థంభ మంటపాన వసంత పంచమిని పురస్కరించుకుని వైష్ణవ సాంప్రదాయ రీతిలో గురు వారం సాయంత్రం క్షేత్రంలో ఉత్సవాన్ని నిర్వహించేందుకు, అలాగే పౌరాణిక చారి త్రిక ప్రాధాన్యత సంతరించుకున్న ఇసుక స్థంభం వద్ద, దేవస్థానం ఆధ్వర్యంలో వలసిన ఏర్పాట్లను చేస్తున్నారు.



### ఉప్పొంగిన భక్తి పారవశ్యం

పవిత్ర గోదావరి నదీ తీరస్థ పుణ్య తీర్థమైన ధర్మపురి క్షేత్రం బుధ వారం భక్తి పారవశ్యంతో పొంగి పోయింది. మాఘ మాస చతుర్థి సందర్భంగా గోదావరీ స్నానాలకు భక్తుల రాకతో క్షేత్రం భక్తజన సంద్రమైంది. క్షేత్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాల సందర్భంగా, సుదూర ప్రాంతాలనుండి సనాతన వారసత్వ సాంప్రదాయాచరణలో భాగంగా విచ్చేసిన భక్త, యాత్రికజనం భగవన్నామ స్మరణలతో, జయజయ ధ్వనాలతో క్షేత్రం ప్రతిధ్వనించింది. అలౌకిక ఆనందాన్ని ఆస్వాదింప జేసింది. మంగళ స్నానాలు, ఆచరించి, దైవ దర్శనాలవు చేసుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజాదికాలలో పాల్గొని, శివ నామస్మరణలు, భజనలు, భక్తి గీతాలను ఆలపించారు. మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమార్చనలలో పాల్గొన్నారు.

# బీ.సీ. లను దగా చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం


**జగిత్యాల జనవరి 25 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా నియమించబడ్డ రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలను దగా చేస్తున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ఓట్ శాతం కలిగిన బీసీలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి పథకాలను అందియకుండా అణచివేత ధోరణితో వ్యవహరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కానీ ప్రభుత్వం ద్వారా గాని అందేటటువంటిది ఫలాలను అందించకుండా చిన్న చూపు చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని కళ్ళు తెరిచే విధంగాబిసి కులాలు ఐక్యతగా పోరాడి రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ఎన్నికల్లో గాని అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అత్యధికంగా బీసీ కులాలకు చెందిన వారిని ఎన్నుకునే విధంగా బీసీ కులాలు ఐక్యంగా పోరాటపటిమ కనబరిచి ఇకనైనా రాబోయే రోజుల్లో బీసీలదే రాజ్యాధికారం కావాలని బీసీలు ముందు వరుసలో ఉండాలని మాట్లాడుతూ....బీసీల అభివృద్ధి కొరకు నాకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షులైన జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలుపుతూ బీసీల కొరకు నిరంతరం పాటుపడతానని ఈ సభాముఖంగా తెలియపరుస్తున్నాను. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవ్ రామ్, ఆకుల నాగరాజు, రాష్ట్ర నాయకులు పోతం శెట్టి సతీష్ రాజూ, మానాల కిషన్, సిరిపురం



మహేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి, జనగామ రాజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు గంగం జలజ, మొగులోజువిజయ, మొగులోజూ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ సత్యనారాయణ, జిల్లా ప్రచార కార్యదర్శి, పెండెం చిన్న గంగాధర్ బాలే, వరుణ్ కుమార్, గాలిపెల్లి గంగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో మోడల్ స్కూల్లో క్విజ్ పోటీలు

**నర్మెట్ట జనవరి 25 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పరీక్ష పే చర్చ అనే కార్యక్రమంలో భాగంగా నర్మెట్ట మోడల్ స్కూల్లో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బెజాడి బీరప్ప మరియు జనగామ నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ.... మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ప్రతి ఏటా పాల్గొని విద్యార్థులతో సంభాషించే పరీక్ష పే చర్చ ఈనెల 27న ఢిల్లీలో అల్కాటోర స్టేడియంలో ప్రధాని పాల్గొంటారని అన్నారు. ఈ ఏడాది ఏకంగా 38 లక్షల మంది పేర్లు నమోదు చేసుకున్నారు గత ఏడాది కంటే ఈసారి అధికంగా 15 లక్షల మంది పాల్గొనబోతున్నారు అని అన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం వారికి ఎదురయ్యే సమస్యలపై జీవితంలో ముందుకెళ్లడానికి ఎంతటి కష్టమైనా సమస్యలను పరిష్కరించుకోవడం ప్రారంభించాలని మరియు మంచి క్రమశిక్షణతో పరీక్షలను ధైర్యంగా ఎదుర్కోవాలని అదేవిధంగా విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించి జన్మనిచ్చిన అమ్మ నాన్నలకు చదువు చెప్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పరీక్షపై చర్చ కార్యక్రమంలో భాగంగానే ఈరోజు నర్మెట్ట మోడల్ స్కూల్ లో క్విజ్ పోటీలు 6 గ్రూపులుగా నిర్వహించి దాదాపుగా 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి బహుమతితోపాటు మనీ ప్రైస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గ్రూప్ విద్యార్థులు అందుకున్నారు. ద్వితీయ బహుమతి స్వామి వివేకానంద గ్రూప్ వారు అందుకున్నారు. ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థులకు స్వామి వివేకానంద గారి పుస్తకాలను బహుమతి గా



అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిధుల లింగరాజు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ నవీన్, బిజెపి నర్మేట మండల ప్రధాన కార్యదర్శి ప్రయాగ నాగభూషణం శర్మ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఆఫ్జల్, భూత్ అధ్యక్షులు ప్రభాకర్, నరేష్, ఆంజనేయులు, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రంజిత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఆర్యసమాజ్‌లో క్రీడా పోటీలు

**సికింద్రాబాద్ జనవరి 25 (ప్రజామంటలు):** రిపబ్లిక్ డే సందర్భంగా గురువారం సికింద్రాబాద్ మేడిబావి ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో పలు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు ఆర్యసమాజ్ ప్రెసిడెంట్ ఎం.ఆర్. రవీందర్ తెలిపారు. యువతీ, యువకులు, మహిళలకు వేర్వేరు విభాగాల్లో రన్నింగ్, 3 లెగ్ రేస్, సాక్ రేస్, స్లో సైక్లింగ్, నిడిల్ ఆండ్ థ్రెడ్, స్కిప్పింగ్, లెమన్ ఆండ్ స్పూన్, మ్యూజికల్ చేర్, షాట్ పుట్ పోటీలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు గురువారం ఉదయం ఆర్యసమాజ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. విజేతలకు గురువారం సాయంత్రం బహుమతులను అందచేస్తామన్నారు.



# హలో ముదిరాజ్... చలో ఇందిరా పార్కు...

### ఈనెల 27న సామూహిక నిరాహారదీక్ష

**సికింద్రాబాద్ జనవరి 25 (ప్రజామంటలు):** ఈనెల 27 శుక్రవారం ఉదయం 10 గంటలకు ముదిరాజ్ జేఏసీ అధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద సామూహిక నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు జేఏసీ నేతలు కె. జగన్ మోహన్, పి. యాదగిరి, శంకర్, నీలకంఠ, ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ....రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, ప్రతి గ్రామం నుంచి ముదిరాజ్ సోదరులు రాజకీయ పార్టీలకతీతంగా దీక్షకు తరలి రావాలని వారు కోరారు. ముదిరాజ్ ల చిరకాల డిమాండ్ అయినటువంటి బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి తక్షణమే మార్చాలని వారు డిమాండ్ చేశారు. అలాగే 5 వేల కోట్ల ఫండ్ తో ప్రత్యేకంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి గ్రామంలో ముదిరాజ్ లకు మత్స్యకార సంఘాలు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.



# తీన్ ఖని చౌరస్తా వద్ద శాశ్వత జాతీయ జెండా గద్దె నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్

### బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి ముదిగంటి రవీందర్ రెడ్డి

**జగిత్యాల జనవరి 25 (ప్రజామంటలు):** బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి ముదిగంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో తీన్ ఖని చౌరస్తా వద్ద జాతీయ జెండా గద్దె నిర్మించాలని స్థానిక టవర్ సర్కిల్ నుండి తీన్ ఖని చౌరస్తా వరకు ర్యాలీ గా వెళ్తుండగా



పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ తీన్ ఖని చౌరస్తా వద్ద జాతీయ జెండా శాశ్వత గద్దె నిర్మాణం వెంటనే చేపట్టాలని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత సమస్యాత్మక మైన కాశ్మీర్ లోని లాల్ చౌక్ లోనే జాతీయ జెండా ఎగిరింది కానీ జగిత్యాల తీన్ ఖని చౌరస్తా వద్ద జాతీయ జెండా గద్దె నిర్మించలేక పోతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసులు ప్రభుత్వం సున్నితమైన ప్రదేశాలు సృష్టించడం మానేసి ప్రజలను ఐక్యం చేస్తూ జాతీయ వాదాన్ని పెంపొందించాలని అన్నారు. వెంటనే తీన్ ఖని చౌరస్తా వద్ద జాతీయ జెండా గద్దె నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ను కూడా కోరుతామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఏసిఎస్ రాజు, అంకర్ సుధాకర్, మాడిషెట్టి మల్లేశం, లక్ష్మారెడ్డి, మారుతి, గట్టిపెల్లి జ్ఞానేష్వర్, కుర్మచాలం సతీష్, బిట్టు, రాజు కుమార్, గజోజు సంతోష్, సాయి, సంతోష్, మహేందర్, మని, వెంకటేష్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవాస విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

**జగిత్యాల జనవరి 25 (ప్రజామంటలు):** సేవా భారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద, దళిత విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన శ్రీ వాల్మీకి ఆవాస విద్యార్థులకు యశస్వి ఎలక్ట్రానిక్స్ అధినేత కోటగిరి శ్రీనివాస్–మంగ దంపతుల కుమారుడు పాఠశాల యూనిపామ్స్ అందజేశారు. ఆవాసంలోని 45 మంది విద్యార్థులకు రూ.




35,000 విలువ చేసే దుస్తులను కోటగిరి యశస్వి– శ్రావ్య దంపతులు బుధవారం ఆవాసంలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆవాస అధ్యక్షులు జీడిగే పురుషోత్తం మాట్లాడుతూ.... గ్రామీణ నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసి శ్రీ వాల్మీకి ఆవాసంలో ఉచిత విద్య, వసతి తో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. సమాజంలోని దాతల సహకారంతో ఆవాస విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, సంస్కారంతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. కోటగిరి యశస్వి– శ్రావ్య దంపతులు మాట్లాడుతూ విద్యార్థులు తమ ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కష్టపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆవాస సభ్యులు డా. గుండేటి ధనుంజయ, ఎన్నమనేని అశోక్ రావు, సంపూర్ణ చారి, ఎలగందుల కైలాసం, ఆవాస ప్రముఖ సుద్దాల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలు ప్రమోషన్లలో అన్ని ఖాళీలు చూపాలి

### తపస్

**జగిత్యాల జనవరి 25 (ప్రజామంటలు):** జిల్లాలో జరపబోయే బదిలీలు ప్రమోషన్లలో అన్ని ఖాళీ పోస్టులు చూపించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ కోరింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్



జాయింట్ డైరెక్టర్ జగిత్యాల జిల్లా బదిలీలు ప్రమోషన్ ల పరిశీలకులు పి. రాజీవ్ కు వినతి పత్రం సమర్పించారు. సీనియారిటీ లిస్టులు పారదర్శకంగా ప్రకటించాలని, మెరిట్ కమ్ రోస్టర్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని కోరారు. అభ్యర్థులు వివిధ వినతులు స్వీకరించాకే ఫైనల్ లిస్టులో ప్రకటించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య, బోయినపల్లి ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి జొన్నల పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓట్ల దినోత్సవం వేడుకలు

**గొల్లపల్లి జనవరి 25 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండలంలో జాతీయ ఓట్ల దినోత్సవం వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామపంచాయతీ పరిధిలో విద్యార్థులు ఓటు హక్కుపై పాటు ప్రాధాన్యత



పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు హక్కు దుర్వినియోగ పరచకుండా ఇలాంటి ప్రలోభాలకు లొంగ కుండా నిష్పాతికంగా నిజాయితీగా కుల, మత, వర్గ, భాష ఎలాంటి ఒత్తిడిలకు ప్రవేశం కాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బీఎల్ఓ లు సీనియర్ సిటిజన్లో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఓట్ హక్కుతో పాటు ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. ముస్కు నిశాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ మారం రాజశేఖర్, తాహసిల్దార్ దూలం మదు గౌడు, డిటి సుమన్ ఆర్ఐ రాణీ, కార్యదర్శి మధు, ఆయా గ్రామాల స్థానిక ప్రజా ప్రతినిధులు యువకులు నాయకులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత

**మహాదేవపూర్ జనవరి 25 (ప్రజామంటలు):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటిన మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు చెట్టును నాటాలని సురక్షితంగా చూసుకోవాలని



నాటిన మొక్క పెరిగి పెద్దదై నీడనిస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు జెడ్పిటిసి గుడాల అరుణ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్ వార్డ్ మెంబర్ మేసినేని రవి చందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గోల్కొండ ప్రణయ్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన ఎమ్మెల్యే.

## 'రెంట్' సినిమా పోస్టర్‌ను ఆవిష్కరించిన డిప్యూటీ స్పీకర్

**సికింద్రాబాద్ జనవరి 25 (ప్రజామంటలు):** జాగృతి మూవీ మేకర్స్ సమర్పణలో రామ్ నాథ్ ముదిరాజ్ మూవీస్ నిర్మిస్తున్న చిత్రం "రెంట్" పోస్టర్ ను డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ బుధవారం సితఫలమండీ లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. 'రెంట్ క్యాప్షన్ నాట్ ఫర్ సేల్ లో నటులు శివారెడ్డి, అమిత్ తివారి, వనిత రెడ్డి మనీషా ముఖ్యపాత్రలుగా నటిస్తున్నారు. అలాగే వినోద్ సూర్య సుజన్ ప్రీతి సుందర్ శివాని మధుప్రియ చైతన్య ప్రియ భాను భార్గవి బి జగదీష్ వరప్రసాద్ రాజేంద్రప్రసాద్ మేక రామకృష్ణ




బీహెచ్ఈఎల్ ప్రసాద్ లు మిగితా తారాగణమని సినీ నిర్మాతలు పేర్కొన్నారు. ఇక సాంకేతిక నిపుణులు డిఓపి హజరత్ వలి, సంగీతం డిఎస్ఆర్ , ఎడిటర్ నాగిరెడ్డి ,కొరియోగ్రఫీ అవినీష్ ,ఫైట్స్ డ్రాగన్ ప్రకాష్ లు వ్యవహరిస్తున్నారు. ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ బాలాజీ శ్రీను, సహ నిర్మాత మిట్టపల్లి జగ్గయ్య, నిర్మాతలు రామ్ నాథ్ ముదిరాజ్, బి జగదీష్ స్టోరీ స్క్రీన్ ప్లే డైలాగ్ డైరెక్షన్ రఘువర్ధన్ రెడ్డి. ఈ చిత్రం విజయవంతం కావాలని డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సామల హేమ, సినిమా యూనిట్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు బాబురావు, పాల్గొన్నారు.

## వీడియోలు అప్‌లోడ్ చేస్తే డబ్బులు వస్తాయని..

**అమరావతి, జనవరి 25 (ప్రజామంటలు):** యూట్యూబ్‌లో వీడియోలు అప్‌లోడ్ చేస్తే డబ్బులు వస్తాయని ఆశపడ్డ ఓ యువతి లక్షలు పోగొట్టుకుంది. బీటెక్ పూర్తి చేసి జాబ్ కోసం ట్రై చేస్తున్న ఓ అమ్మాయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంది. యూట్యూబ్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకుని వీడియోలు పోస్టు చేస్తే రోజుకు వేలల్లో వస్తాయని వాళ్లు చెప్పిన మాటలకు ఆశపడింది. వాళ్లు చెప్పినట్టే వీడియోలు పోస్టు చేసింది. మరిన్ని డబ్బులకు ఆశపడి ఉన్నదంతా పోగొట్టుకుంది. దాదాపు 15 లక్షల రూపాయలను సైబర్ నేరగాళ్లకు సమర్పించుకుంది. చివరకు మోసపోయానని గ్రహించి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కింది. ఏపీలోని వైఎస్ఆర్ కడప జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. పోరుమామిళ్ల ఎస్సై హరిప్రసాద్ చెప్పిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఓ విద్యార్థిని బీటెక్ పూర్తి చేసి ఇంటి దగ్గరే ఉంటుంది. ఈ క్రమంలో ఆమెను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేశారు. వీడియోలు తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేస్తే డబ్బులు వస్తాయని ఆశచూపారు. వాళ్ల మాటలు నమ్మిన ఆ విద్యార్థి మొదట ఒకటి రెండు వీడియోలు అప్‌లోడ్ చేసింది. వాటికి మొదటి రోజు రూ.2వేలు, తర్వాత రోజు రూ.3వేలు ఇచ్చారు. దీంతో వాళ్లను సదరు యువతి పూర్తిగా నమ్మింది. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే భారీగా ఆదాయం వస్తుందని నమ్మేలా చెప్పారుజ. ఇప్పటికే యూట్యూబ్ వీడియోలతో డబ్బులు ఇస్తుండటంతో వాళ్లపై విశ్వాసం ఉంచి ఓకే చెప్పింది. అలా వచ్చిన డబ్బులకు పన్నులు కట్టాలని సైబర్ నేరగాళ్లు చెప్పారు. వాళ్ల మాటలు నమ్మిన సదరు విద్యార్థిని వారం రోజుల్లో రూ.14,75,000 వాళ్ల ఖాతాలో జమ చేసింది. ఈ నెల 6వ తేదీ, 10వ తేదీన రెండు విడతల్లో వాళ్ల ఖాతాలకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసింది. అప్పట్నుంచి వాళ్ల దగ్గర నుంచి స్పందన లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది

### ఢిల్లీ జంతర్ మంతర్‌లో

## కోదండరాం దీక్షను విజయవంతం చేయండి

**పల్లె వినయ్ కుమార్**

**హైదరాబాద్ జనవరి 25 (ప్రజామంటలు):** చలో ఢిల్లీ దీక్ష గోడపత్రిక విడుదల చేసిన తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్ మాట్లాడుతూ.... తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొ. కోదండరాం ఆధ్వర్యంలో కృష్ణా నది జలాల పంపిణీ లో న్యాయమైన వాటా సాధన కోసం ఢిల్లీ జంతర్ మంతర్ లో జనవరి 30న దీక్ష కార్యక్రమం మరియు 31 వ తేదీన సెమినార్ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తపేట చౌరస్తా నందు చలో ఢిల్లీ దీక్ష గోడపత్రిక విడుదల చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం నీళ్లు నిధులు నియామకాలకై ఎందరో అమరులు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మభ్యపెడుతూ, తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, మిగులు రాష్ట్రం ఉన్న ఈ తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ధనం దోచిందే కాక, తెలంగాణ భూములపై దృష్టి సారించి ధన దాహం తీర్చుకోవడానికి బిఆర్ఎస్ పేరుపై దేశంలో పడ్డాడని ఉట్టి నెక్కనమ్మ ఆకాశానికి నిచ్చెన వేసినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు జలాల కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసింది ఏమీ లేదని, కేంద్ర ప్రభుత్వం గెజిట్ ను తెస్తే నేటికి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా జలాల సమాన వాటకు రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల సాధనకై కేంద్ర ప్రభుత్వం కృష్ణానది పై ఉన్న గెజిట్ ను వెంటనే రద్దు చేయాలని జనవరి 30న జరిగే ఢిల్లీలోని జంతర్ మంతర్ లో కోదండరాం సార్ దీక్షకు పెద్ద ఎత్తున జిల్లా తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు మరియు సబ్బండ వర్గాలు ఢిల్లీ జంతర్ మంతర్ దీక్షకు తరలివచ్చి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి ఇట్టి దీక్షను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా జనవరి 31



తారీఖున కాన్స్టిట్యూషన్ క్లబ్ ఢిల్లీలో కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలన అభివృద్ధి మరియు వాస్తవాలపై సెమినార్ ఉంటుంది. జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు ఎల్ బి నగర్ నియోజకవర్గము ఇన్చార్జి కెవి రంగారెడ్డి, రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకులు వెంకట్ రెడ్డి, రాష్ట్ర విద్యార్థి జన సమితి ఉపాధ్యక్షులు పేరాల ప్రశాంత్, నాయకులు విజయ్ కుమార్, కరుణాకర్, భగవంతు రెడ్డి, నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

### జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని

## ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం

**జగిత్యాల జనవరి 25 (ప్రజామంటలు):** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ అధికారులు, డిపిఒ సిబ్బంది ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. "భారతీయ పౌరుల మైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసం తో మన దేశ ప్రజాస్వామ్య, సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని మతం, జాతి, వర్గం, భాష మరియు ఎటువంటి ఒత్తిడులు ప్రభావితం కాకుండా ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం అని ఓటు హక్కు విలువ ప్రతి ఒక్కరు గుర్తించి దాన్ని సరైన విధంగా ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అమర్నాథ్, ఆర్ఐ నవీన్, ఆర్ఎస్ఐ లు దినేష్, మల్లేష్, ప్రణీత్, సిబ్బంది పాల్గొన్నారు.





## దేశానికి అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

**ముఖ్యమంత్రి ఆలోచన కార్యరూపం కాళేశ్వరం ప్రాజెక్ట్ - ఎమ్మెల్సీ ఎల్ రమణ.**

**దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**- జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్**

**జగిత్యాల జనవరి 25 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల





పొలాసలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభ పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన ఆలోచనల ఆవిష్కరణకు రైతు వేదికలు ఉపయోగపడతాయి. దేశంలో వరి సాగు దిగుబడి లో తెలంగాణ మొదటి స్థానం. రైతు పక్షపాతి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఎరువుల డిఎపి, 20-20, పొటాష్ ధరలు పెంచి రైతు నడ్డి విరిచే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక వ్యవసాయ అధికారుల నియామకం చేపట్టడం జరిగింది. వరిలో చీడ పీడ ల వల్ల దిగుబడి దెబ్బతింటుంది. పొలాస గ్రామంలో 18 మంది రైతులు మరణిస్తే 90 లక్షలు ఇవ్వడం జరిగింది. పొలాస గ్రామంలో 1458 మంది రైతులకు ప్రతి ఏటా 2 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ అవుతున్నాయి. 43 లక్షల మంది రైతులకు ప్రతి సంవత్సరం రైతు భీమా చెల్లిస్తున్న ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి ఆలోచన కార్యరూపం కాళేశ్వరం ప్రాజెక్ట్. దేశంలో పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల దేశం వెనకబడింది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాల అభివృద్ధి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. గ్రామ







ప్రజలు, నాయకుల కృషి, నూతన ఆలోచనతోనే గ్రామాల అభివృద్ధి. జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వానికి ప్రజలు రైతులు అండగా ఉండాలని కోరారు.

## జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ డైరెక్టర్ సమగ్ర శిక్షణ మరియు విద్యాశాఖకు వినతి పత్రం అందజేసిన పిఆర్టియు నాయకులు






## జగన్ని గద్దె దింపేస్తా...

### ఒట్టేసి చెప్పిన లోకేష్

**అమరావతి, జనవరి 25 (ప్రజామంటలు):** ఏపీలో సీఎం జగన్ పాలన ఉండకూడదంతే అని ప్రతిన పూనారు యువ నేత నారా లోకేష్. వికృత రాక్షస అరాచక పాలనను అంతమొందిస్తామని కూడా శపథం చేశారు. ఈ పాలన వద్దు అని అన్ని వర్గాలు కోరుకుంటున్నారని అందుకే తాను ఉద్యమిస్తున్నాని అని ఆయన అంటున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలకు ఆయన రెండు పేజీల బహిరంగ లేఖ రాశారు. ఏపీలో జగన్ సర్కార్ కి బాధితుడు కాని వారు ఎవరని ఆ లేఖలో ఆయన ప్రశ్నించడం విశేషం. ఏపీలో జగన్ పరిపాలన ఒక విధ్వంశంగా సాగుతోందని అన్నారు. యువగళం పేరిట నాలుగు వందల రోజులు నాలుగు వేల కిలోమీటర్ల మేర పాదయాత్రకు లోకేష్ రెడీ అయ్యారు. ఈ నెల 27న మధ్యాహ్నం కుప్పం నుంచి లోకేష్ తొలి అడుగు పడుతుంది.అది అక్కడితో ఆగేది కాదు మొత్తం ఏపీ అంతా చుట్టుముడుతుంది. అలా లోకేష్ పాదయాత్రను డిజైన్ చేశారు. మరి యువగళం పాదయాత్ర ఎవరి కోసం ఎందు కోసం అన్నది లోకేష్ తాను రాష్ట్ర ప్రజలకు రాసిన రెండు పేజీల లేఖ ద్వారా తేటతెల్లం చేశారు. ఏపీని అన్ని విధాలుగా జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని లోకేష్ నిందించారు. ఈ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించకపోతే ఏపీకి భవిష్యత్తు లేదని ఆయన చెప్పేశారు. ఒక్క చాన్స్ అంటూ అడిగి గద్దెనెక్కిన జగన్ కర్షకులు కార్మికులు మహిళలు ఉద్యోగులు నిరుద్యోగులు యువకులు ఇలా అన్ని వర్గాల ప్రజలను కూడా నానా రకాలైన బాధలు పెట్టారని అన్నారు ఒక్క చాన్స్ అంటే సర్వనాశనమే అని రుజువు చేశారని మండి పడ్డారు. ఈ ప్రభుత్వంలో యువతకు భవిష్యత్తు లేదని వారి మంచి కోసం తాను అడుగులు వేస్తున్నాను అని చెప్పారు. అలాగే రైతన్నల కళ్ళలో ఆనందం కోసం తాను చూస్తున్నాను అని అన్నారు. అదే విధంగా ఏపీని అభివృద్ధి పథంలో నడిపేందుకే తన పాదయాత్ర అని చెప్పారు. ఈ ప్రభుత్వాన్ని పూర్తిగా దించేంతవరకూ తన పోరాటం ఆగదని లోకేష్ ప్రతిజ్ఞ చేశారు. ఏపీలో అన్ని వర్గాల బాధిత ప్రజల తరపున తాను పాదయాత్రను తలపెట్టాలని అందువల్ల తనకు ప్రజలంతా మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఏపీలో జగన్ నియంత కంటే దారుణంగా పాలిస్తున్నారు అని ఘాటైన విమర్శలు చేశారు లోకేష్. కులం మతం ప్రాంతం అంటూ అందరినీ విడదీస్తూ విద్వేషపూరిత రాజకీయాలకు జగన్ తెరతీశారని అన్నారు. పోలీస్ వ్యవస్థను పూర్తిగా ప్రైవేట్ సైన్యంగా మార్చుకున్నారని ఆయన షాకింగ్ కామెంట్స్ చేశారు. జగన్ ఏలుబడిలో అభివృద్ధి అన్నది లేదని ఏ వర్గం అయినా బాదుడే బాదుడు అన్నట్లుగా పన్నులు వసూల్ చేస్తున్నారు అని ఆయన విమర్శించారు. ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతలు కూడా లేవని ప్రజల మాన ప్రాణాలకు కూడా ఠికాణా అసలు లేదని ఆయన అన్నారు. మొత్తానికి లోకేష్ జగన్ మీద తన సమర శంఖారావాన్ని పూరిస్తున్నారు లోకేష్ మరి. ఆయన పాదయాత్ర ఏపీ రాజకీయాన్ని ఏ విధంగా మారుస్తుంది అన్నది చూడాలి.

### టీడీపీ కంచుకోటలో

## వైసీపీకి కాక మొదలైందా...!

**అమరావతి, జనవరి 25 (ప్రజామంటలు):** ఏపీ అధికార పార్టీ వైసీపీ వచ్చే ఎన్నికలపై భారీ ఆశలే పెట్టుకున్నా.. కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ నేతల దూకుడు కారణంగా.. ఈ ఆశలు నెరవేరుతాయా? అనే సందేహాలు నెలకొన్నాయి. ఉదాహరణకు ఉమ్మడి ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో నేతల మధ్య ముసలం పుట్టింది. నియోజకవర్గం అసలే ఇది టీడీపీ కంచుకోట. గత ఎన్నికల్లో పార్టీ 23 సీట్లకు పరిమితం అయినా కూడా కొండపిలో ఎమ్మెల్యే స్వామి వరుసగా రెండోసారి గెలిచారు. ఇన్చార్జిగా ఉన్న వరికూటి అశోక్ బాబు వ్యవహార శైలిని సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అంతేకాదు ఆయన ఇన్చార్జిగా వద్దని మార్చేయాలని అసమ్మతి వర్గం డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలో స్థానిక కామేపల్లి రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన దాదాపు 150 మందికిపైగా వైసీపీ నేతలు సర్పంచ్లు ఎంపీటీసీలు అశోక్ బాబుకు వ్యతిరేకంగా భేటీ అయ్యారు. మొత్తంగా వీరు మూకుమ్మడిగా తేల్చింది ఏంటంటే.. వరికూటితో తాము కలిసి ముందుకు సాగబోమనే..! అంతేకాదు అశోక్



బాబుకు అధిష్ఠానం సీటిస్తే ఇండిపెండెంట్ గా గట్టి అభ్యర్థిని నిలబెట్టి గెలిపించి సీఎం జగన్కు కానుకగా ఇస్తామని ప్రతిజ్ఞ చేయడం కొసమెరుపు. అంతేకాదు.. అశోక్ బాబుకు అర్హత లేదని నాయ కులు తీర్మానం చేయడం.. వార్డులో కూడా గెలిచే అర్హతలేని వరికూటి.. ఎమ్మెల్యేగా ఎలా ? విజయం దక్కించుకుంటారనేది వీరి ప్రధాన ప్రశ్న. మొత్తంగా చూస్తే.. కొండపి నియోజకవర్గంలో ముసలం ఎటు మలుపు తిరుగుతుందో అనే చర్చ పార్టీలో జోరుగా సాగుతుండడం గమనార్హం. మరోవైపు.. స్థానికంగా కూడా వరికూటిపై ఆరోపణలు వస్తున్నాయి. ఆయన అన్నింటిలోనూ వసూళ్లు పడుతున్నారనేది స్థానికుల మాట. ఇటీవల వైసీపీ కార్యకర్తలపైనే కేసులు పెట్టించడం మరింత వివాదానికి దారితీసింది. అంతేకాదు.. పార్టీలోనూ కొందరని ముద్దు చేయడం.. మరికొందరిని దూరం పెట్టడం వంటిది కూడా పార్టీలో అసమ్మతికి.. అసంతృప్తికి దారి తీసింది. మరి చివరకు ఏం జరుగుతుందో చూడాలి



# హిందీ ఛత్రపతి ఓటిటిలోనే రానుందా?

అల్లుడు శీను సినిమాతో తెలుగు సినీ రంగంలో అడుగు పెట్టిన బెల్లంకొండ శ్రీనివాస్ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. భారీ బడ్జెట్లతోనే ఆయన సినిమాలన్నీ రూపొందాయి. స్టార్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన ఈయన ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నారు. స్పీడున్నోడు జయ జానకి నాయక సాక్ష్యం కవచం సీత రాక్షసుడు అల్లుడు అదుర్స్.. సినిమాల్లో నటించాడు. స్టార్ హీరోయిన్లు కూడా ఈయన సినిమాలో ఐటమ్ సాంగ్స్ చేసి. ఫ్లాపులు వచ్చినా మాస్ హీరోగా బెల్లంకొండ శ్రీనివాస్ మంచి పేరే తెచ్చుకున్నారు. రాక్షసుడు సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా నటించి మెప్పించిన ఈయన... అల్లుడు అదుర్స్ తో మాత్రం ప్రేక్షకులను డిసపాయింట్ చేశాడు. ఈ తర్వాత ఆయన ఏ సినిమాలో నటిస్తారని చాలా మంది వేచి చూస్తుండగా.. ఛత్రపతి సినిమాను హిందీలో రీమేక్ చేయబోతున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. టాలీవుడ్ లోనే కాకుండా బాలీవుడ్ లోనూ ఛత్రపతి సినిమాతో చక్రం తిప్పాలను కున్నాడు. ఈ క్రమంలోనే సినిమా షూటింగ్ కూడా పూర్తి చేసుకున్నాడు. అయితే ఈ సినిమాను ముందుగా థియేటర్లలో విడుదల చేయాలనుకున్నప్పటికీ.. ఇప్పుడు ఓటీటీలో మాత్రమే రిలీజ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.



# వెంకటేశ 75వ మూవీ టైటిల్ సైంధవ్

కామెడీ, క్లాస్, మాస్, యాక్షన్.. ఇలా ఏ జోనర్‌లోనైనా ప్రేక్షకులకు వినోదాన్ని అందించే యాక్టర్లలో ఎప్పుడూ ముందుంటాడు టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేశ్. ఎఫ్ 3 తర్వాత వెంకీ లీడ్ రోల్‌లో ఎలాంటి సినిమా చేయబోతున్నాడని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానుల కోసం స్టన్నింగ్ అప్‌డేట్ అందించింది నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్.హిట్ డైరెక్టర్ శైలేష్ కొలను దర్శకత్వంలో వెంకటేశ్ 75వ సినిమాచేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సైంధవ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. వెంకీ చాలా కాలం తర్వాత స్టైలిష్ యాక్షన్ అవతార్‌లో కనిపించబోతున్నట్టు గ్లింప్స్ వీడియోతో చెప్పేశాడు డైరెక్టర్. చంద్రప్రస్థ ఫిక్షనల్ పోర్ట్ ఏరియా బ్యాక్ డ్రాప్‌లో సాగే కథతో సినిమా ఉండనుంది. వెంకీ ఓ చేతిలో డ్రగ్, మరో చేతిలో గన్ పట్టుకుని.. నేనిక్కడే ఉంటాన్రా.. ఎక్కడికీ వెళ్లను.. రమ్మను అని అంటున్నాడు. సైంధవ్ దక్షిణాది భాషలతోపాటు హిందీలో కూడా విడుదల కానుంది. ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల ట్రెండ్ కొనసాగుతున్న నేపథ్యంలో వెంకీ కూడా తన మార్కెట్‌ను పాన్ ఇండియాకు విస్తరించాలని గట్టిగానే ఫిక్సయినట్టు గ్లింప్స్ వీడియోతో చెప్పేస్తున్నాడు. వెంకట్ బోయనపల్లి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంతోష్ నారాయణ్ సంగీతం అందిస్తున్నాడు.



# నాటు పాట మాటలన్నీ నా బాల్యం జ్ఞాపకాలే !



దేశ వ్యాప్తంగా ఆర్ ఆర్ ఆర్ లోని నాటు నాటు మరోసారి మారు మ్రోగుతోంది. పాటలోని సాహిత్యం.. డాన్స్.. సంగీతం.. గానం ఇలా ప్రతి ఒక్కటి అద్భుతంగా సెట్ అవ్వడం వల్లే ఈరోజు నాటు నాటుకు ఆస్కార్ నామినేషన్ దక్కింది అనడంలో సందేహం లేదు. నాటు నాటు పాటకు సాహిత్యాన్ని అందించిన చంద్రబోస్ ఆస్కార్ కు నామినేట్ అయిన సందర్భంగా స్పందించారు. నాటు నాటు ఆస్కార్ కు నామినేట్ అవ్వడం చాలా సంతోషంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన కీరవాణి,రాజమౌళి గార్లకి కృతజ్ఞతలు. చిన్న పల్లెటూరు నుండి వచ్చిన నాలాంటి రచయితకు ఇది ఒక గొప్ప విజయం. ఈ పాట రాయడానికి చాలా సమయం పట్టింది. పాటలో నేను ఉపయోగించిన ప్రతి పదం కూడా నా బాల్యం.. నా గ్రామం.. నా కుటుంబం నుండి నేర్చుకున్నవే. నా మనసులోని అప్పటి భావాలకు అక్షర రూపంను ఇచ్చాను. షార్ట్ లో చోటు దక్కించుకున్న సమయంలోనే ఆనందం కలిగింది. అవతార్ వంటి సినిమాలోని పాటతో నాటు నాటు పోటీ పడటం గొప్ప విషయం అన్నాడు. నాటు నాటు పాటకు కీరవాణి స్వరాలు అందించగా ప్రేమ్ రక్షిత్ మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. రాహుల్ సిప్లిగంజ్ గాత్రంను అందించారు. రాజమౌళి ఈ పాటను అత్యంత విభిన్నమైన నేపథ్యంలో తెరకెక్కించడంతో మరింతగా పాటకు ఆకర్షణగా నిలిచింది అనడంలో సందేహం లేదు.

# జగన్ చుట్టూ ఎటిఎం వెబ్ సీరస్



ఒకప్పుడు కేవలం సినిమాలకు మాత్రమే పరిమితమైన తెలుగు చిత్ర సీమ ఇప్పుడు వెబ్ సిరీస్ ల నిర్మాణం మీద కూడా దృష్టి సారించింది. ఒకప్పుడు కేవలం నేషనల్ లెవెల్ వెబ్ సిరీస్ లు మాత్రమే అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు తెలుగు ప్రొడక్షన్ హౌస్ లు కూడా సపరేట్గా ఓటీటీ ప్లాట్ ఫామ్స్ కోసం వెబ్ సిరీస్ నిర్మిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే సినిమాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రొడక్షన్ వాల్యూస్ స్టార్ నటీనటులను మోహరింపజేస్తూ ఈ వెబ్ సిరీస్ల నిర్మాణం సాగుతోంది.. తాజాగా దిల్ రాజు ప్రొడక్షన్స్ నుంచి వచ్చిన ఏటీఎం వెబ్ సిరీస్ జి ఫైవ్ లో స్ట్రీమ్ అవుతోంది.ఈ వెబ్ సిరీస్ 8 భాగాలుగా సాగగా రెండో సీజన్ కూడా అవకాశం ఉండే విధంగా ముగించారు. స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ కథ అందించి షో రన్నర్గా వ్యవహరించిన ఈ వెబ్ సిరీస్ ని దిల్ రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ మీద దిల్ రాజు కుమార్తె హన్షిత రెడ్డి నిర్మించారు. ఇక ఈ వెబ్ సిరీస్ లో బిగ్ బాస్ సీజన్ 5 విన్నర్ వీజీ సన్నీ ప్రధాన పాత్ర పోషించగా అతని పాత్ర పేరు జగన్. ఈ వెబ్ సిరీస్ ఆద్యంతం జగన్ చుట్టూనే తిరుగుతూ ఉండడంతో అనేక డైలాగులు కూడా జగన్ పేరు మెన్షన్ చేస్తూనే ఉన్నాయి. ఇక ఈ వెబ్ సిరీస్ లో పృథ్వీరాజ్ ఒక రకంగా కామెడీ విలన్ పాత్ర పోషించారు. గజేంద్ర అనే కార్పొరేటర్ పాత్రలో తనదైన శైలిలో నటించి ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.ఇక ఈ నేపథ్యంలోనే ఆయన తన నోటితో ఒరేయ్ జగన్ నీకు మానవత్వం లేదురా అంటున్న డైలాగులను కూడా ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు నెటిజన్లు. హరిశంకర్ స్వయంగా ఈ వెబ్ సిరీస్ కి కథ రచనా సహకారం కూడా అందించడంతో ఇప్పుడు వెబ్ సిరీస్ మీద అందరి దృష్టి పడుతోంది.

# హనీరోజ్‌కు మరో ఆఫర్

సంక్రాంతికి వచ్చిన బాలకృష్ణ చిత్రం 'వీరసింహారెడ్డి'లో నటించిన హనీరోజ్.. ఈ సినిమాతో చక్కని గుర్తింపును అందుకుంది. 'మా బావ మనోభావాలు' పాటతో అందరి చూపును తనవైపుకు తిప్పుకుంది హనీరోజ్. ప్రీ రిలీజ్ ఈవెంట్ మొదలు సక్సెస్ సెలెబ్రేషన్స్ వరకూ ప్రతీ ఈవెంట్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దీంతో ఆమెకు టాలీవుడ్ నుండి అవకాశాలు క్యూ కడుతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా బాలయ్యకు జంటగా మరోసారి ఆమె నటించే చాన్సెస్ కనిపిస్తున్నాయి.

బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా కాజల్‌తో పాటు పలువురి పేర్లు వినిపించాయి. ఇప్పుడిక ఆ పాత్రకు హనీరోజ్‌ను తీసుకోబోతున్నట్టు టాక్. ఇదే నిజమైతే టాలీవుడ్ రీఎంట్రీ ఆమెకు కలిసొచ్చినట్టే. నిజానికి 2008లోనే 'ఆలయం' అనే సినిమాలో నటించిందామె. ఆ తర్వాత 2014లో 'ఈ వర్షం సాక్షిగా' చిత్రంతో మళ్లీ వచ్చింది. కానీ నిరాశ తప్పలేదు. దీంతో మలయాళంలో మోహన్ లాల్ లాంటి హీరోలకు జంటగా నటించి పర్ఫెక్ట్ జోడీ అనిపించుకుంది. ఇక తెలుగులో సక్సెస్ కావాలన్న ఆమె కోరిక 'వీరసింహారెడ్డి'తో నెరవేరింది. టాలీవుడ్‌లో సీనియర్ హీరోల సినిమాలకు సంబంధించి హీరోయిన్స్ విషయంలో ఓ స్పేస్ ఖాళీగా ఉంది. దాన్ని భర్తీ చేస్తూ ఈ సక్సెస్ జర్నీని ఆమె కొనసాగిస్తుందేమో చూడాలి!



# పఠాన్ మూవీకి నిరసన సెగ

## మూవీని బ్యాన్ చేయాలని హిందూ సంఘాలు డిమాండ్



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటించిన యాక్షన్ థ్రిల్లర్ పఠాన్ మూవీకి నిరసన సెగ తగిలింది. ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ మూవీలో కాషాయ రంగును అవమానించారని.. మూవీని బ్యాన్ చేయాలని హిందూ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికే బీహార్, అసోంలలో షోలను కూడా అడ్డుకున్నారు. తాజాగా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లోని సప్నా సంగీత థియేటర్ ఎదుట ఓ హిందూ సంస్థ నిరసన తెలిపింది. దీంతో 9గంటల షోను రద్దు చేశారు. కాగా హిందూ సంఘాల ఆందోళనల నేపథ్యంలో పఠాన్ మూవీ రిలీజైన థియేటర్ల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మూవీకి సంబంధించి రికార్డు స్థాయిలో టికెట్లు అమ్ముడయ్యాయి. దీపిక నాపదుకొణె హీరోయిన్?గా నటించిన ఈ మూవీకి సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించగా.. మరో ప్రధాన పాత్రలో బాలీవుడ్ స్టార్ జాన్ అబ్రహం నటించాడు. శ్రీధర్ రాఘవన్ స్క్రీన్ ప్లే అందించగా.. ప్రముఖ యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆదిత్య చోప్రా నిర్మించారు.

# మార్చి 17న కబ్జా విడుదల

కమర్షియల్ సినిమాల్లోనూ కొత్త తరహా కాన్సెప్ట్‌లను టచ్ చేస్తూ, హీరోగా స్పెషల్ ఇమేజ్ తెచ్చుకున్నాడు ఉపేంద్ర. అందుకే ఆయన సినిమాలకు కన్నడతో పాటు తెలుగులోనూ స్పెషల్ క్రేజ్ ఉంటుంది. ఇప్పుడు 'కబ్జా' అనే ప్యాన్ ఇండియా మూవీతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఆర్.చంద్రు దర్శకుడు. శ్రియా హీరోయిన్. సుదీప్, ప్రకాష్ రాజ్, జగపతిబాబు, కబీర్ సింగ్ దుహా, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాను మార్చి 17న వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేయనున్నట్టు ప్రకటించారు. 1947 నుంచి 1984 మధ్య కాలంలో నడిచే కథ ఇది. స్వాతంత్ర్య సమర యోధుడు కొడుకు మాఫియా వరల్డ్‌లో ఎలా చిక్కుకున్నాడు. తర్వాత ఏ రేంజ్‌కు చేరుకున్నాడనే పాయింట్‌తో ఈ సినిమాను తెరకెక్కించారు. 'కేజీఎఫ్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com